ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No H 543 ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 281 విజయవాడ, ఏప్రిల్ 14, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై.
ఒక సంవత్సరానికి	8-75	8-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

నమ్మకస్థులైన మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2.

కొత్త జెట్ విమానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— సోవియెట్ యూనియన్ ఇండియాకు ఒక కొత్తరకం జెట్ విమానాన్ని సప్లయి చేయడానికి సంసిద్ధత ప్రకటించింది. దాని పేరు యాక్—40 ఇది చిన్న పెద్ద ప్రయాణాలు రెండింటికి పనికి వస్తుంది.

యాక్—40 విమానంలో 38 మంది ప్రయాణం చేయవచ్చు రాత్రిపూట ప్రయాణానికి మాత్రమేకాక అన్ని ఋతువులు లకు కూడా అనువైనదని సోవియెట్ విమానయాన సంస్థ ప్రతినిధి ఒకరు వే డిక్కడ చెప్పారు. ఈ విమానం మామూలుగా 600 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుందని పైకి ఎగరడానికి గాని, క్రిందకు దిగడానికి కాంక్రీట్ రన్‌వే అక్కరలేదని అయన అన్నారు.

"ప్రధాని ప్రకటన తెలంగాణావారికి ప్రయోజనకరం"

న్యూఢిల్లీ నుంచి తిరిగి వచ్చినవెంటనే శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

ప్రత్యేక రాష్ట్ర నినాదం జాతి సమైక్యతకు హానికరమని ముఖ్యమంత్రి హెచ్చరిక

ఎన్.జి.ఓలు సమ్మె జరపరాదనికూడా సూచన

మంత్రివర్గ పునర్నిర్మాణం జరగనున్నట్టుగా వెల్లడి

రాష్ట్ర విభజన ప్రసక్తికి తావులేదని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" వార్త) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ప్రధాని ప్రకటన తెలంగాణా ప్రాంతం ప్రయోజనాల పరిరక్షణకు దోహదకరమని అందుచేత తెలంగాణా ప్రజలు హర్షించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ అన్నారు.

ఉప ముఖ్యమంత్రి నియామకం, మంత్రివర్గ విస్తరణ తదితర విషయాలవంటి "రాజకీయ సంబంధమైన ఏర్పాట్లు" తనకు వీలైనప్పుడు జరపగలవని నే డిక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రత్యేక తెలంగాణా వివాదానికి ప్రజల లామకారదని అయన అన్నారు. ఈ విషయం రాష్ట్ర సమగ్రతకూ జాతిసమైక్యతకు కూడా హానికరమని అయన హెచ్చరించారు

ముఖ్యమంత్రి : వేరమంటే మీ అభిప్రాయమేమిటి ? తెలంగాణా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, దేశ శ్రేయస్సు దృష్ట్యా పేర్పాటును కోరడం విజంగా—అది వేరమని నేను అనలేనమంటారా— విదూర కరం.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీదాసుదండ్రారెడ్డి, శ్రీబొక్కారావు, ప్రధానితో ఢిల్లీలో జరిపిన చర్చలలో ప్రత్యేకతెలంగాణాను కోరలేదని అయన అన్నారు.

వారు ప్రధాని ప్రతిపాదనను విరాకరించారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రిఇలా జవాబు చెప్పారు:

దానినితిరస్కరించే ప్రశ్న లేదు. ప్రధాని గాని, హోం మంత్రిగాని కాంగ్రెసు అధ్యక్షుడుగాని, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి గాని రాష్ట్రాన్ని సందర్శించాలని మాత్రమే వారు అడిగినట్టు నేను తెలుసుకొన గలిగాను. వారు కోరినది అది మాత్రమే.

ప్రశ్న: తెలంగాణా పరిస్థితిని కేంద్రానికి వివేదించడం ఇంతవరకు పరిగా జరగ లేదన్న దృష్టితోనే వారు అట్టి మాదన చేశారు. విజమేనంటారా?

ముఖ్యమంత్రి ఈ ప్రశ్నకు జవాబివ్వ లేదు.

తన్నటి 15వ తేదీన పన్నెండ్రోజులపాటు అయన తెలంగాణా ఎమ్. ఎల్. ఏ. లు ఇతరులను హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులు రాజకీయాలలో జోక్యం కలుగజేసుకోవరాదని అయన హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులకు ఇబ్బందులున్న పక్షంలో తనతో వారు చర్చింతురచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

అంతేగాని సమ్మెచేసి రాజకీయాలలో ప్రమేయం కలుగజేసుకోవరాదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర విభజన సమస్యను గురించి ఎంత మాత్రం చర్చించడానికి వీలు లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

తాను కలుసుకొన్న తెలంగాణా పార్లమెంటు సభ్యులలో ఎక్కువ మంది తాము ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు వ్యతిరేకమని వ్యక్తంచేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

వారిని నేటి ఉదయం లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నివాస భవనంలో కలుసుకున్నానని అయన చెప్పారు.

తన మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా తెలంగాణా వ్యక్తినియమిస్తారా అని అడిగిన ప్రశ్నకు, "ఉపముఖ్యమంత్రి నియామకంగాని లేక మంత్రివర్గ విస్తరణ గాని, మాకు వీలైనప్పుడు చేయగలమ" అని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

నియమించబోయే ఆ ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గంలోని మీ సహచరులా లేక బయటివారా?

ఆ విషయంగురించి తగిన సమయంలో మాను ఆలోచించగలనని చెప్పి ముఖ్యమంత్రి ఆ ప్రశ్నను దాటవేశా..

ప్రశ్న: శుచిరిసు ఒప్పంద దృష్ట్యాను తగిన వాతావరణం సృష్టించేందుకు తెలంగాణా ఆందోళన సందర్భంగా అ రెస్టు చేసిన వారినందరిని విడుదల చేసే విషయం పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి:—వారిని విడుదల చేసే సమస్య ఇప్పుడు తలెత్తదు.

అరెస్టులను గురించి పత్రికలు గోరంతలు కొండంతలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి ఏర్పాడు చేశారు. చెయ్యి మందిని మాత్రమే అరెస్టు చేసినట్టు పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ తనకు చెప్పినట్టు అయన తెలియజేశారు.

ఒక విలేకరి: రెండువేల అడువందల మందిని అరెస్టు చేసినట్టు పత్రికా విలేకరులకు తెలియజేసింది కూడా పోలీసులే.

ముఖ్యమంత్రి : ఆ దంకా పోవిం య్యండయ్యా. వారకు యిచ్చేటప్పుడు నిగ్రహంగా ఉండమని మాత్రమే మీకు (పత్రికా విలేకరులకు) విజ్ఞప్తిచేస్తున్నాను. దేశప్రయోజనాల దృష్ట్యా ఈ వార్తలను ఆందోళనకరంగా ప్రచురించడం మంచిది కాదు.

ప్రశ్న : ప్రత్యేక తెలంగాణాను కోరడం నేరమవుతుందా ?

ముఖ్యమంత్రి : ఈ విషయం నేను ఇప్పుడు చెప్పలేను. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది.

జలియన్‌వాలాబాగ్ అమరవీరుల ఆశయాలు

ప్రజలు పునరంకితం కావాలని అమృతసర్ సభలో కేంద్రమంత్రి సిన్హా ఉద్బోధ

అమృతసర్, ఏప్రిల్ 13—

జలియన్‌వాలాబాగ్ మృతవీరుల ఆదర్శాలకు ప్రజలు పునరంకితం కావాలని కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు దేశ ప్రజలను ఉద్బోధించారు.

జలియన్‌వాలాబాగ్ 50 వ వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ప్రాంతీయ సంకుచితత్వాలవల్ల దేశ ఐక్యతకు భంగ: వాటిల్లుతుందని, కులవివక్షకూడా తలెత్తుతున్నాయని అయన అన్నారు.

ఈ సందర్భంలో తరతి తపాలాశాఖ వీరుడబలేసిన తపాలా బిళ్ళల ఆల్బమును శ్రీ సిన్హా ప్రధానికి బహూకరించారు.

కులవరాలను రక్షించేందుకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన జలియన్‌వాలాబాగ్ మృతవీరులవల్ల దేశం గర్వపూరితమై పునీతమైనదని శ్రీ సిన్హా అన్నారు.

"మహోత్కృష్టమైన బలిదానం కలిసిన ఆ అమరుల ఆశయాలను ఆదరించగలమని మనం ప్రతిన పూనాలి" అని ఉద్బోధించారు.

ఈ ఉత్సవాలలో ప్రధాని శ్రీమతి ఇందిరా పాల్గొనడం ఎంతో సముచితం. ఆమె తాతగారు పండిట్ మోతీలాల్ నెహ్రూ, జలియన్‌వాలాబాగ్ దురంతాలను ఖండిస్తూ దేశ స్వాతంత్ర్యానికి కారణభూతమైన దృఢత్వాన్ని జరిపిన ప్రేరేపించారు.

మృతవీరులకు నివాళులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

శక్తివంతము, సమర్థవంతమయిన దేశాన్ని నిర్మించుకొనడంద్వారా మనం అసువులర్పించిన జలియన్‌వాలాబాగ్ మృతవీరులకు నివాళులు అర్పించవచ్చునని కేంద్ర ఉక్కుగనుల మంత్రి మహమ్మద్ ఏహీఖురేషి నే డిక్కడ అన్నారు.

భారతీయ యువక సమాజ్ వారు ఏర్పాటుచేసిన ఒక సభలో మాట్లాడుతూ పవిత్రమైన స్వాతంత్ర్యంకోసం వందలాది ప్రజలు ప్రాణాలు అర్పించారని. ఇటీవలి యుద్ధాలు దేశానికి ఎదురవుతున్న సమస్యల దారి నుంచి ఎలా అయిన దేశాన్ని రక్షించుకొని తీరాలని నేటి తరాన్ని ఉద్బోధిస్తున్నదని అయన అన్నారు.

"మునిగే పడవలో ఎక్కేతలంపులేదు"

బీహారు మంత్రివర్గంపై లోక్ తాంత్రిక కాంగ్రెసు నాయకుని వ్యాఖ్య

పాట్నా, ఏప్రిల్ 13— బీహారులో కాంగ్రెసు నాయకత్వాన ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వంలో లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు చేరనున్నదని ఎ. ఐ. సి. సి. వర్గాలద్వారా ఢిల్లీనుంచి సమాచారం అందినట్టు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు నిరాధారమని నేడు లోక్‌తాంత్రిక్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ గఫూర్ (ఎం. ఎల్. సి.) ఖండించారు.

పార్టీ జనరల్ సెక్రటరీగావున్న తనకెట్టి సమాచారం అందలేదని, ఈ వార్త పూర్తిగా అపోహ జనకమైనదని, ప్రతిపక్షం పక్షాలలో గందరగోళం సృష్టించేదిగా వున్నదని అయన అన్నారు.

మునిగే పడవలో ఎక్కే ఉద్దేశం తనకు లవలేశం కూడా లేదని అయన పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్ర నినాదం జాతి సమైక్యతకు హానికరమని ముఖ్యమంత్రి హెచ్చరిక

ఎన్.జి.ఓలు సమ్మె జరపరాదనికూడా సూచన

మంత్రివర్గ పునర్నిర్మాణం జరగనున్నట్టుగా వెల్లడి

రాష్ట్ర విభజన ప్రసక్తికి తావులేదని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" వార్త) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ప్రధాని ప్రకటన తెలంగాణా ప్రాంతం ప్రయోజనాల పరిరక్షణకు దోహదకరమని అందుచేత తెలంగాణా ప్రజలు హర్షించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ అన్నారు.

ఉప ముఖ్యమంత్రి నియామకం, మంత్రివర్గ విస్తరణ తదితర విషయాలవంటి "రాజకీయ సంబంధమైన ఏర్పాట్లు" తనకు వీలైనప్పుడు జరపగలవని నే డిక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రత్యేక తెలంగాణా వివాదానికి ప్రజల లామకారదని అయన అన్నారు. ఈ విషయం రాష్ట్ర సమగ్రతకూ జాతిసమైక్యతకు కూడా హానికరమని అయన హెచ్చరించారు

తన్నటి 15వ తేదీన పన్నెండ్రోజులపాటు అయన తెలంగాణా ఎమ్. ఎల్. ఏ. లు ఇతరులను హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులు రాజకీయాలలో జోక్యం కలుగజేసుకోవరాదని అయన హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులకు ఇబ్బందులున్న పక్షంలో తనతో వారు చర్చింతురచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

అంతేగాని సమ్మెచేసి రాజకీయాలలో ప్రమేయం కలుగజేసుకోవరాదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర విభజన సమస్యను గురించి ఎంత మాత్రం చర్చించడానికి వీలు లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

తాను కలుసుకొన్న తెలంగాణా పార్లమెంటు సభ్యులలో ఎక్కువ మంది తాము ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు వ్యతిరేకమని వ్యక్తంచేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

వారిని నేటి ఉదయం లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నివాస భవనంలో కలుసుకున్నానని అయన చెప్పారు.

తన మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా తెలంగాణా వ్యక్తినియమిస్తారా అని అడిగిన ప్రశ్నకు, "ఉపముఖ్యమంత్రి నియామకంగాని లేక మంత్రివర్గ విస్తరణ గాని, మాకు వీలైనప్పుడు చేయగలమ" అని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

నియమించబోయే ఆ ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గంలోని మీ సహచరులా లేక బయటివారా?

ఆ విషయంగురించి తగిన సమయంలో మాను ఆలోచించగలనని చెప్పి ముఖ్యమంత్రి ఆ ప్రశ్నను దాటవేశా..

ప్రశ్న: శుచిరిసు ఒప్పంద దృష్ట్యాను తగిన వాతావరణం సృష్టించేందుకు తెలంగాణా ఆందోళన సందర్భంగా అ రెస్టు చేసిన వారినందరిని విడుదల చేసే విషయం పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి:—వారిని విడుదల చేసే సమస్య ఇప్పుడు తలెత్తదు.

అరెస్టులను గురించి పత్రికలు గోరంతలు కొండంతలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి ఏర్పాడు చేశారు. చెయ్యి మందిని మాత్రమే అరెస్టు చేసినట్టు పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ తనకు చెప్పినట్టు అయన తెలియజేశారు.

ఒక విలేకరి: రెండువేల అడువందల మందిని అరెస్టు చేసినట్టు పత్రికా విలేకరులకు తెలియజేసింది కూడా పోలీసులే.

ముఖ్యమంత్రి : ఆ దంకా పోవిం య్యండయ్యా. వారకు యిచ్చేటప్పుడు నిగ్రహంగా ఉండమని మాత్రమే మీకు (పత్రికా విలేకరులకు) విజ్ఞప్తిచేస్తున్నాను. దేశప్రయోజనాల దృష్ట్యా ఈ వార్తలను ఆందోళనకరంగా ప్రచురించడం మంచిది కాదు.

ప్రశ్న : ప్రత్యేక తెలంగాణాను కోరడం నేరమవుతుందా ?

ముఖ్యమంత్రి : ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. ఈ విషయం ఇప్పుడు న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది.

పాక్ ప్రెసిడెంట్ ఎదుర్కొంటున్న చిక్కులు

దేశ మనుగడో లేదా సర్వనాశనమో తేల్చవలసినస్థితి ఏర్పడినట్టు పరిశీలకులవ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

పాకిస్తాన్ ఒక జాతిగా వుండడమా లేక సర్వనాశనం కావడమా అన్నదే ప్రస్తుతం పాక్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య అని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

20 సంవత్సరాలకు పూర్వమే పాకిస్తాన్ ఏర్పడినప్పటికి, దానికిరాజ్యాంగం అంటూ ఏర్పడలేదని ప్రముఖ పత్రికా వ్యాఖ్యాత జి. ఎ. నవరి పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ పై గురుతర మైన బాధ్యత వున్నదని, అదెవిధంగా నైనాలు కూడా అయన కృషిలో సహకరించాలని అన్నారు.

20 సంవత్సరాలుగా జరిగిన వైపరీత్యాల తీవ్ర పరిణామాలను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఎదుర్కొనవలసి వున్నదని కూడా అయన అన్నారు.

సక్రమమైన రాజ్యాంగం లేకపోవడంతో అప్పుడప్పుడు మార్షల్ లా అమలుజరపవలసి వస్తున్నదని అయన అన్నారు. పాకిస్తాన్ ఏర్పడిన తొలి దశాబ్దంలో పాకిస్తాన్ రాజ్యాంగబద్ధ పరిపాలన లువ్వడంతో రాజకీయ పోట్లలు విపలమయ్యాయి.

ప్రాంతీయ స్వయంపరిపాలనా ప్రతిపత్తి ప్రమాదకరమని అయన హెచ్చరించారు. సోవలిజం, ఇస్లామ్ సహజీవనం సాధ్యపడదని అయన హెచ్చరించారు.

మాజీ మంత్రి బాంజీ ఉరితీత

బాంగ్కి, ఏప్రిల్ 13— సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ జీన్—బెడెల్ బోకాసాను హత్యచేయడానికి ప్రయత్నించాడన్న నేరానికి మాజీ ప్రకారోగ్య శాఖా మంత్రి అలెగ్జాండ్రె బాంజిను ఉరితీసినట్టు నేడు బాంగ్కి రేడియో ప్రకటించింది.

ఈ ఉరితీతను నిన్న అమలు పరచినట్టు ఆ ప్రకటన తెల్పుతున్నది.

పాకిస్తాన్‌లో మావో రచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— చైనా మావో రచనలను ఉర్దూలోకి అనువదించి ఇటీవల కరాచీలో ప్రచురించినట్టు పీకింగ్ రేడియో వెల్లడించింది.

ఆ గ్రంథం కవరుపై మావో ఫొటో ప్రచురించారు.

"ప్రధాని ప్రకటన ఆశాభంగకరం"

అది సమస్యను పరిష్కరించబోదని ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తెలంగాణా నాయకుల ప్రకటన

రాజకీయ పరిష్కారాన్ని కనుగొనవలసి వున్నదని హెచ్చరిక

ప్రత్యేక తెలంగాణా ప్రశ్న ఢిల్లీలో అసలు చర్చకు రాలేదట

("ఆంధ్రజ్యోతి" వార్త) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ప్రధాని సూచించిన అష్టసూత్ర ప్రణాళిక సమస్యా పరిష్కారానికి తోడ్పడబోదని తాము భావిస్తున్నట్టుగా ఢిల్లీ చర్చల నుంచి తిరిగి వచ్చిన కొన్ని నిమిషాలకే డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ జె. చొక్కారావుగార్లు శ్రీ కొండాలక్ష్మణ్‌తో చేరి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తెలంగాణా విషయమై ప్రధాని చేసిన ప్రకటన తమకు ఆశాభంగం కలిగించినట్టు కూడా వారు స్పష్టంచేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తరువాత పత్రికలవారికి తన ప్రకటనను గురించి వివరిస్తూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనలో వున్న కార్యక్రమాలు, తెలంగాణా ప్రజలలో ఆశాంతిని, అలజడి సమస్యను నిర్దిష్టమైన పరిష్కారం కనుగొనడంగా నిలవజాలవని చెప్పారు. తెలంగాణా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పాదకబాధితాలకు కూడా తగు పరిష్కారాన్ని కనుగొన లేదని అయన అన్నారు.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధులు విషయమై విస్తారించి, ఆర్థిక సంబంధమైన కీష్ట పరిస్థితి ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన నిధులను ఏ విధంగా కనుగొనగలదో తమకు అమాహ్యంగా ఉన్నదని అయన అన్నారు కనీసం మిగులు నిధులను అప్పు చేసినప్పటికి, ఆంధ్రదేశంలో అందువల్ల ఏర్పడగల పరిణామాలు సమస్యలు మరింత క్లిష్టంచేయగల అవకాశ మున్నదో లేదో అనే విషయాన్ని కూడా ఢిల్లీ సభలో పరిశీలించడం జరగలేదని కూడా శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా సమస్య

తెలంగాణా నాయకులు ఢిల్లీ సభలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకించినట్టు ముఖ్యమంత్రి చేసిన ప్రకటన విషయమై ప్రస్తావించి, ముఖ్యమంత్రి చేసిన ప్రకటన "అసత్యమని" అన్నారు. ఈ సమస్యపై ఢిల్లీ సభలో ఎటి ప్రస్తావన చేయడం జరగలేదని అయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్న కోర్కె సమర్థనీయమైన పక్షంటికి, కాకపోయినప్పటికి. ఢిల్లి చర్చలలో ప్రస్తావనకు రాలేదని అయన చెప్పారు.

తెలంగాణా ఉద్యమం అప్రతిహతంగా గత నాలుగు నెలల నుంచి జరుగుతున్నప్పటికి "మొత్తం సమస్యను దాని శేషిగా చిత్రించడానికి" ఢిల్లీ చర్చలలో ప్రయత్నం జరిగినట్టు శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఒక మంత్రివర్గ ఉప సంఘం గాని, కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులుగాని లేదా ఆలిండియా కాంగ్రెసు కమిటీగాని తెలంగాణా పరిస్థితి స్వయంగా వచ్చి పరిశీలించి, తెలుసుకొంటేనే తప్ప తెలంగాణా ప్రజల భావాలను, అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకొనడం సాధ్యం కాదని అయన చెప్పారు.

ఈ సమస్యకు ఎట్టి పరిష్కారమైన తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచాలని అయన అన్నారు.

అంతేకాకుండా తెలంగాణాలో ప్రస్తుత సమస్య శాంతి, శుద్ధతలకు సంబంధించినది కాదని, నిశ్చయంగా రాజకీయ పరిపాలనా సంబంధమైన సమస్య అని శ్రీ చెన్నారెడ్డి స్పష్టంచేశారు.

పత్రికలవారు ఆ నేత ప్రశ్నలవర్షం కురిపించినప్పటికీ, ప్రత్యేక తెలంగాణా కోర్కెకు సంబంధించి తన అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి డాక్టర్ చెన్నారెడ్డి నిరాకరించారు. ప్రత్యేక తెలంగాణా కోర్కెకు సంబంధించి తనఅభిప్రాయాలను "సరియైన సందర్భంలో" వ్యక్తం చేయగలనని అయని అన్నారు.

ఈ సమస్యపై శాశ్వతపరచు నిశ్చయమైన అభిప్రాయానికి రాలేదని, అయితే చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటు కోర్కె సరియైనదన్న వాదన కూడా వున్నదని అన్నారు.

శ్రీ డి. సంజీవయ్య హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఏప్రిల్ 13— కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య న్యూఢిల్లీ నుంచి నేడిక్కడకు విమానంలో వచ్చారు.

పాట్నా, ఏప్రిల్ 13—భాగల్పూరులోని కళాశాల అధ్యాపకుల సమ్మె సందర్భంగా అయిదవ రోజున ఇక్కడ మౌన నిరసన జరిగింది. ఎనుబై విద్య ఉదయం విద్యార్థిగ్రహం చేయడంలేదు 17 మంది అధ్యాపకులను అరెస్టు చేశారు.

తరువాత 16 విడుదల!

అడుగడుగునా అందగత్తెలు
ఆ సుందరాంగులకు సొగసైన యవ్వనం,
ఆ యవ్వనానికి దీటైన రూపం,
ఆ రూపలావణ్యాలను ముప్పుతిప్పలపెట్టు వంపులు,
ఆ వంపుల తొలిదిద్దినట్టి తలపులు,
ఏమని చెప్పం, ఎలా చెప్పం?
ప్రణయ మాధుర్య సరస్సులో ఓలలాడించే
ఆ ప్రణయ దేవతలను కళ్ళారా చూడండి!

పాగల్ ఫిలింస్ సమర్పించు
శృంగారప్రధాన మనోహర అద్భుత గాథ

గోవా
సి.పి.డి. 999

నిర్మాత.. పి. పెంచల సీలారావు
నిర్వహణ వి. కొత్త

VIJAYA

యావత్ భారతదేశం పొగడుచున్న పనామా



ఎంతో నాణ్యమైన సిగరెట్టు!
తృప్తికరమైన రుచి సువాసనగల
బంగారు రంగు వర్జినియా
పొగాకుతో నిండినది
యావద్భారత ప్రియమైనదే
మీ ప్రియమైనది కాదా?

గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

బెంగాల్ సంఘటనలు

కేంద్ర ప్రభుత్వంతో "అమీతుమీ" తేల్చుకొనడానికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సిద్ధపడుతున్నదా?

ఇటీవల ఆ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను చూస్తే ఈ అభిప్రాయమే బలపడుతున్నది. దాదాపు ప్రతి విషయంలోను కేంద్రం బొసన్న దాన్ని కాదని, కాదన్న దాన్ని బొసని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అంటున్నది. అదే మంటే, కేంద్రం రాష్ట్రాల సంబంధాల ప్రసక్తి తెస్తున్నది.

రాష్ట్రపతి పరిపాలనలో ప్రశాంతంగా వున్న పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల తిరిగి శాంతి భద్రతల పరిస్థితి క్రమంగా క్షీణిస్తున్నది. రాష్ట్రంలోని పెక్కుచోట్ల కార్మికవర్గాల మధ్య సంఘర్షణలు జరుగుతున్నాయి. ఈ సంఘర్షణలలో ఆయా వర్గాలవారు స్వేచ్ఛగా బాంబులవంటి మారణాయుధాలను వుపయోగిస్తున్నారు. "ఘెరావ్"లను ప్రోత్సహించే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చినందువల్ల ఘెరావ్‌లు కూడా తిరిగి జోరుగా జరుగుతున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకికి చెందిన ఒక ఉన్నతోద్యోగిని "ఘెరావ్" చేయగా, గుండెజబ్బు వున్న ఆయన దానికి తట్టుకోలేక మరణించాడట.

పోతే, దుర్గాపూర్‌లోను, తెలినిపారాలోను, రవీంద్ర సరోవర్ స్టేడియంలోను ఇటీవల తీవ్రమైన స్థాయిలో కొట్లాటలు జరిగాయి. ఈ కొట్లాటలలో రాష్ట్రంలో అధికారంలో వున్న ఫ్రంట్‌లోని పార్టీలు పాల్గొనడం గమనార్హం. ఈ సంఘటన లన్నింటినిబట్టి పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు లేకుండా పోతున్నవని స్పష్టమౌతున్నదని, ప్రజల ప్రాణ, మాన, విత్తాలకు రక్షణలేకుండా పోయిందని భారతీయ క్రాంతిదళ్‌తో సహా వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రకటించారు.

కాగా, ఇవన్నీ ఒక ఎత్తు; మొన్న కోస్సీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో జరిగిన తుపాకి కాల్పుల సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరి ఒక ఎత్తు.

ఆ ఆయుధాల ఫ్యాక్టరీలో కార్మికులపై కాల్పులు జరగవలసినంతటి దురదృష్టకరమైన పరిస్థితులు ఏర్పడడం నిస్సందేహంగా శోచనీయం. అయితే, ఈ సందర్భంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వైఖరి అంతకంటె శోచనీయంగా వుంది.

ఈ కాల్పులకు నిరసనగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్ బెంగాల్ బంద్ "జరిపింది" దాన్ని ప్రభుత్వం సహజంగానే బలపరచింది. బంద్ సందర్భంలో రాష్ట్రంలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. పెక్కు ప్రాంతాలలో కార్మిక వర్గాల మధ్య విచ్చలవిడిగా కొట్లాటలు, బాంబుల ప్రయోగాలు జరిగాయి.

శాంతిభద్రతలను కాపాడవలసిన ప్రభుత్వమే వాటిని భంగంవాటిల్లే పరిస్థితులను ప్రోత్సహించడం సమంజసమా? చేసును కాపాడవలసిన రంచె దాన్ని మేస్తే ఇక చేసేదేమున్నది? ప్రభుత్వమే సమ్మెలను, ఘెరావ్‌లను, బంద్‌లను ప్రోత్సహించడం విపరీతమైన విషయం; చరిత్రలో కని విని ఎరుగనట్టిది.

ప్రభుత్వమే ఇలాంటి చర్యలను ప్రోత్సహించడం సంఘ విద్రోహ శక్తులకు ఆటవిడుపు కాదా? వాటికి అలుసుకాదా?

ఈ విపరీత పరిస్థితిని గురించి కేంద్ర మంత్రులు కాని, ఇతరులు కాని హెచ్చరిస్తే, అది తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యమని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విరుచుకుపడుతున్నది. రాజ్యాంగరీత్యా తనకు గల బాధ్యతను పురస్కరించుకుని శాంతి భద్రతలను కాపాడలేకపోగా, రాష్ట్రంలో వున్న కేంద్రప్రభుత్వ సంస్థలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రక్షించలేకపోతున్నది. పైగా, కొన్ని సందర్భాలలో వాటిపై దాడులను, వాటిలో సమ్మెలను ప్రోత్సహిస్తున్నది. ఇది రాజ్యాంగంలోని 256, 257 సూత్రాలు రాష్ట్ర ప్రభుత్వాలపై విధిస్తున్న బాధ్యతలను నిర్లక్ష్యంచేయడం లేదా? ఒక రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, శాంతి భద్రతలను ఉద్దేశపూర్వకంగా భంగం కలిగిస్తున్నట్టు కేంద్రం, రాష్ట్రపతి పాలనను విధించగలదని తెలియజెప్పింది.

ఆదివారం ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రుల సమావేశంలో పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సిద్ధార్థశంకర్ రాయ్ హాజరుకాలేదు. ఆయన తరఫున ఆయన సహచరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశం తరువాత కేంద్ర మంత్రి జగజీవన్ రామ్ విలేకరులతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని, రాష్ట్రపతి పాలన విధించడం గురించి కూడా చర్చించామని చెప్పారు. ఈ సమావేశం తరువాత కేంద్ర మంత్రి ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ కూడా పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి మాట్లాడుతూ, రాష్ట్రపతి పాలన విధించడం గురించి కూడా చర్చించామని చెప్పారు.

ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో "అమీతుమీ" తేల్చుకొనడానికే సిద్ధపడుతున్నదా? ఈ ప్రశ్నకు సమాధానం రాబోయే రోజులలో తెలుస్తుంది.

పాడి పంటలు

విదేశాలకు మామిడిపండ్ల ఎగుమతి అవకాశాలు

మన దేశములో అనేకరకముల కూరగాయలు, పండ్లు పండుతున్నాయి. సాలీనా వీటి ఉత్పత్తి 100 లక్షల టన్నులని అంచనా వేయబడింది. ఆహారధాన్యములవలెనే పుష్టికరమైన ఆహారమును లభించుటకు, వీటిద్వారా విటమిన్ మారకద్రవ్యమును సంపాదించుటకు ఇటీవల కూరగాయల, పండ్ల ఉత్పత్తికై ప్రత్యేక శ్రద్ధ వహింపబడుతున్నది. అయితే ఇంతవరకు ఈ విషయంలో సాధించిన ప్రగతి తక్కువేనని చెప్పాలి.

1967–68లో మన దేశమునుంచి 453 లక్షల రూపాయల విలువచేసే 107, 992 టన్నుల తాజా పండ్లు, కూరగాయలు ఎగుమతి చేయబడినాయి. మొత్తము ఉత్పత్తిలో ఇది చాలా తక్కువ నని చెప్పాలి. మొత్తము ఎగుమతులలో 93 శాతము ఆగ్నేయ ఆసియా దేశములకు వంపుతున్న ఉరిపాయలే; ఎగుమతులలో వీటి తరువాత అరటిపండ్ల (2,813 టన్నులు). మామిడిపండ్ల (1,072 టన్నులు) వస్తాయి.

అదే విధంగా వెల్లరకపు ఉల్లిపాయలను ప్రపంచ మార్కెట్‌లో పంచి గిరాకీవుంది. పాన్‌మరాథా, రోమా రకపు టొమేటోలను ఇటలీ, అమెరికా దేశాలలో మంచి గిరాకీవుంది. ఈ రకములను కూడా మన దేశంలో పండించవలసివుంది. ఈ విధంగా పండించేవాటిలో పీచరకు, తెనెళ్ళను దూరపు ప్రయాణమునకు పట్టుకొనగలిగే రకములను ఎన్నుకోవాలి.

మామిడిపండ్ల ఎగుమతి

ప్రపంచములో సాలీనా ఉత్పత్తి అవుతున్న 95 లక్షల టన్నుల మామిడి పండ్లలో 75 లక్షల టన్నులు మనదేశములోనే ఉత్పత్తి అవుతున్నాయి. మామిడి పండ్లను ఉత్పత్తి చేసే ఇతర దేశములలో పాకిస్తాన్, థాయిలాండ్, ఫిలిప్పైన్స్, జమైకా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, క్యూబా దేశాలు కూడా వున్నాయి.

మన దేశంలో ఉత్పత్తి అవుతున్న సుమారు 1000 రకాలలో అల్ఫాన్సో, బెనిషాన్, లంగ్డా, దుస్సేరీ, బాసా, నీలం మొదలైన 12 రకాలు మ్మాత్రమే ఎగుమతి దృష్ట్యా ప్రాధాన్యత వహించి వున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్ర, గుజరాత్‌ల నుంచి అల్ఫాన్సోరకపు మామిడిపండ్లు ప్రధానంగా ఎగుమతి చేయబడుతున్నాయి. బొంబాయిలో పిలిధర ఏ ఇతర రకాలకంటె బాగా ఎక్కువగా వుంది, అంతేగాక జర్మనీ, స్విట్జర్లాండు, బెల్జియమ్ మొదలైన దేశాలు ఒక ప్రత్యేక రకమును మ్మాత్రమేగాక దక్షిణాఫ్రికా, మాలీ, కాంగో మొదలైన దేశముల నుంచి అనేక రకముల మామిడి పండ్లను దిగుమతి చేసుకొంటున్నాయి.

అందుచేత ఒక్క అల్ఫాన్సో రకమును మ్మాత్రమేగాక వివిధ రకముల మామిడిపండ్లను ఎగుమతి చేయాలి. నీనివలన అనేక కొత్త రకములను ఆ యా దేశముల వారికి పరిచయము చేసినట్టు అవుతుంది. ప్రస్తుతం విమానములద్వారా త్వరితగతిని వీటిని ఎగుమతి చేయుటచే దారిలో చెడిపోయే సమస్య వుండదు.

అరటి పండ్లు

మామిడిపండ్లతోపాటు అరటిపండ్లనుకూడా విదేశములలో ఎక్కువ గిరాకి వుంది. స్విట్జర్లాండ్, జర్మనీ మొదలైన దేశాలలో వీటి పండ్లకు మంచి గిరాకి వుంది. మన దేశములో పంచదరపు రకపు పండ్లు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిని సౌకర్యముగా ఉత్పత్తి అవుతున్నాయి. విమాన సౌకర్యములలో వీటిని లాభదాయకంగా ఆయా దేశాలకు ఎగుమతి చేయవచ్చును. యూరప్ దేశములో పంచు తక్కువగా లభించే దినెబపు, ఫిబ్రవరి నెలలో మన దేశంలో పుష్కలంగా లభించే మామిడిపండ్లను ఎగుమతి చేయుటకు మంచి అవకాశంవుంది. ఇదే సమయంలో లభించే కమలా పళాలను కూడా విరివిగా ఎగుమతి చేయవచ్చును. పశ్చిమ జర్మనీ మొదలైన దేశాలలో వీటికి ఎక్కువ గిరాకీవుంది. ఆ దేశాలలో క్వీన్ రకపు అనాస పండ్లనుకూడా విరివిగా విక్రయించవచ్చును. పొడుగు వంకాయలను, కాలిఫోర్నియా పండర్ వంటి గుండ్రని పెద్ద వంకాయలను యూరప్ దేశములలో మంచి గిరాకీవుంది.

ప్రస్తుతం మనము ఎగుమతి చేస్తూన్న వివిధ రకముల పండ్లను ఉపయోగించే పెట్టెలు వరిగాలేక పండ్లు పాడైపోతూన్నాయి. అందుచేత ఇప్పుడు ఉపయోగించుచున్న అట్టపెట్టెలకు బదులుగా దిట్టమైన తేలిక కర్రపెట్టెలను ఉపయోగించుటవలన మార్పులో పండు చెడిపోకుండా వుండుటకు అవకాశం ఉంటుంది. ఈ విషయాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా వుంది.

[ఐ. సి. ఎ. ఆర్.]

ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ తోటల అభివృద్ధి

భారతదేశంలో కాఫీ చరిత్ర 17 వ శతాబ్దంలో ప్రారంభమైంది. ఆ కాలంలో బాబూడీన్ అనే ఒక ముస్లిం యాత్రికుడు ఏడు కాఫీ విత్తనాలను మెక్కా నుంచి తెచ్చాడని వాటిని దాసక చిహ్నంగా తన వారసులకు ఇచ్చాడని ఒక గాథ తెలియజేస్తున్నది. పెరటితోటగా తక్కువస్థాయిలో పెంచబడి రానురాను తోటపంటగా ఉన్నత స్థాయిని అందుకోడానికి భారతదేశపు కాఫీకి దాదాపు ఒకటిన్నర శతాబ్దం పట్టింది. 1890 వాటికి కాఫీ సాగుదల త్వరిత అభివృద్ధిని సాధించింది. పశ్చిమ కొస్తాలనుంచి కాఫీ ఎగుమతులు అనాటికి ఏడాదికి 30 000 టన్నుల స్థాయి నందుకున్నాయి. ఈనాటి స్థాయిలో పోల్చిచూసినప్పటికి అప్పటి ఎగుమతులు గణనీయంగానే భావించవచ్చు.

నేటి ఉత్పత్తి

ప్రస్తుతం భారతదేశంలో దాదాపు మూడు లక్షల ఎకరాలలో కాఫీ సాగు చేయబడుతున్నది. ప్రధానంగా మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో చిన్న తరగతి, మధ్య తరగతి, పెద్ద తరగతి కాఫీ పెంపకందారులు సుమారు 46 000 మందిచే సాగుచేయబడుతున్నది. ప్రపంచంలో కాఫీ పండించే దేశాలలో మన దామాషా రెండు శాతం వుంటుంది.

గత రెండు శతాబ్దాల నుంచి ఈ దేశంలోని కాఫీ ఉత్పత్తి స్థిరంగా పెరుగుతూ వచ్చింది. ప్రపంచ యుద్ధానికి పూర్వం భారతదేశంలో కాఫీ ఉత్పత్తి 15,000 టన్నులు కాగా అది 1958 వాటికి అనూహ్యంగా సుమారు 15.000 టన్నులకు పెరిగింది. ఆ తర్వాత ఫలసాయం ఇంకా ఎక్కువై ప్రస్తుతం అత్యుత్తి 00,000 టన్నులలో వుంది.

స్వాతంత్ర్యం వచ్చాక విదేశీ మారకపు ఆర్జనలో కాఫీకి ఒక విశిష్ట స్థానం లభించింది. దేశంలో ఈనాడు కలుందాదనవరం మిత్తం 30 నుంచి 35 వేల టన్నులదాకా కాఫీ వాడబడుతున్నది. దేశావసరాలు తీరిన మీదట మిగతా పంట ఎగుమతులను పెంచడం చేయబడుతున్నది. ఎగుమతుల మూలంగా విదేశమారకపు లభ్యతలు ప్రతి ఏడాది దాదాపు అరు నుంచి ఎనిమిది కోట్ల వరకు వుంటున్నవి.

ఎగుమతి చేయదగు ఉత్పత్తిని అధికం చేసే ఉద్యమంలో ఒక భాగంగా మన విదేశ మారకపు ద్రవ్యారవలను ప్రతి ఏడాది పదికోట్ల రూపాయలను అదనంగా చేర్చాలని దృష్టితో ఈ ప్రణాళికాంతానికి 80,000 టన్నులదాకా కాఫీ ఉత్పత్తిని ఈ దేశంలో పెంచాలనిదాలని లక్ష్యంగా నిర్ణయించబడింది. పై లక్ష్యాన్ని సాధించేందుకుగాను అదనంగా 50, 000 ఎకరాల ప్రాంతాన్ని సాగుక్రిందకు తీసుకురావాలని సంకల్పించబడింది.

1900 లో భారత కాఫీ పరిశ్రమలో పరోక్ష రాష్ట్రం ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా నదులకు పశ్చిమ ప్రాంతాన్ని తూర్పు కనుమలు, కొండల ప్రాంతం కాఫీ సాగుకు ఎన్నిక చేయబడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసులు ఈ పనిని చేపట్టింది. తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలోని పర్వత ప్రాంతాలలోని ఆదివాసులు పాటించిన లిఖిత నిబంధనలను ప్రధానంగా ఉల్లంఘించి 1960 నుంచి కాఫీ సాగును అనేకులు పునర్నిర్మించవలసి, అభివృద్ధి పరచబడింది.

యూరోపియనులు, మిస్సులీలు కొంచెం (1) సంవత్సరాల కింద ప్రత్యేకంగా నక్సలైట్ కాఫీ సాగుదారులని, కాని వారి ప్రయోజనాలు ఉద్యమకారులని తెలియజేస్తుంది.

అందుచేతనే 1960 దాకా కాఫీ పెంపకాన్ని ఎవరూ తిరిగి చేపట్టలేదు. కాఫీ సాగు ప్రారంభంలో అదివాసుల ఆర్థికాభివృద్ధి దృష్ట్యాను ఆంధ్రకు గర్వకారణంగాను 1960 సంవత్సరం పేర్కొనగలగనుంది. ఈనాడు మనకు మారేడుమిల్లి, చింతపల్లి, మినిమలూరు, అనంతగిరి, వంగపొర అనే బదు కేంద్రాలలో మనకు 400 ఎకరాల మేర కాఫీ తోటలు వున్నాయి. 1961 లో 170 ఎకరాలు 1962 లో 130 ఎకరాలు, 1963 లో 100 ఎకరాల మేర కాఫీ తోటలు వేయబడ్డాయి.

ప్రాంతపు అనుకూలత

విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో గిట్టుబాటు అయ్యేటట్టు కాఫీని పండించేందుకు సాంకేతిక అనుకూలతలను నిర్ణయించడానికై 1959లో కాఫీ బోర్డు సీనియరు పదవాన అధికారిగా ఈ వ్యాన రచయిత ఆ ప్రాంతాన్ని సర్వేచేయడం జరిగింది. విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో 2,800 చదరపు మైళ్ళ ఏజెన్సీ పర్వత ప్రాంతం వున్నది. ఇక్కడ సాలీనా వర్షపాతం 60 నుంచి 70 దాకా వుంది. దీని ఎత్తు 2,500 నుంచి 3,400 దాకా ఉన్నది. అందుచేత ఇవన్నీ కాఫీసాగుకు చాలా అనుకూలంగా వున్నాయి. భూమధ్యరేఖ ప్రాంతంలో చేరివున్న ఈ ప్రాంతంలో పగటిపూట గరిష్ఠఉష్ణోగ్రత 81.90 నుంచి 93.60 వరకున్నా కనిష్ఠ ఉష్ణోగ్రత 45.50 నుంచి 65.90 వరకున్నా వున్నందున దీని వాతావరణం విషయంలోను, ఎత్తు విషయంలోను భారతదేశంలోని కాఫీ పండే ఏ ఇతర ప్రాంతంలోనైనా పోల్చదగి వున్నది.

సాధారణంగా ఈ దేశాలు లోతుగాను, సూక్ష్మరంధ్రములు గలిగి నీరవంతమైన ఒండ్రుమట్టితో వుండడంచేత కాఫీ సాగు దరుకు బాగా తగినవి. పదగలివానలు, ఆ తర్వాత చలినవి వర్షాలు ఈ ప్రాంతాలలో కాఫీ పండించానికి బాగా దోహదపడుతాయి.

అదివాసుల ఆర్థిక పరిస్థితి పెంపొందించడం

ఈ ప్రాంతాలలో కాఫీ పెంపకాన్ని ఉద్దేశించడంలో రెండు దంపత్రర కారణాలు ఉన్నవి. మొదటి ప్రధానమైన రంపాన్ని పోల్చుకూడా చేరివుంది. ఈ ప్రాంతంలో అర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడిన అదివాసులు నివసిస్తున్నారు. మారుమూల ప్రాంతాలలోని కొండదొరలవారికి ఉపాధిని కలిపించడంద్వారా వారి జీవన ప్రమాణాన్ని పెంపొందించడంకోసం ఈ పథకం ఉద్దేశింపబడింది. ఎన్నో సదుద్దేశాలతో ఈ పథకం తలపెట్టబడింది. సంవత్సరం పొడుగునా కాఫీ సాగుబడి వివిధ పనులను కొనసాగించడానికి ప్రతి వంద ఎకరాలకు కనీసం 75 మంది కూలీలవసరం ఉంటుంది. ఈ విధంగా కాఫీ సాగుబడి పథకాలు ఎక్కువమందికి జీవోపాధి కలిపిస్తున్నాయి, పని తావకాశాలను కల్పించడమే కాకుండా, వ్యక్తి ఆదాయం రెండు నూడు రెట్లకు పెరుగుతుందని కూడా అంచనా వేయబడింది. ఈ విధంగా దీని ఆ ప్రాంతం నుంచి జీవన ప్రమాణాన్ని పెంపొందించడం కూడా జరుగుతుంది. పై అర్థిక ప్రయోజనాలకు అదనంగా తక్కువ గృహవసతి, శుభ్రమైన మంచినీరు, తదితర పారిశుద్ధ్య వసతుయాలు కూడా సమకూర్చబడ్డాయి.

శ్రీ డబ్ల్యు. రాఘవేంద్రరావు

(కాఫీ స్పెషలిస్టు)

తీక అనుకూలతలను నిర్ణయించడానికై 1959లో కాఫీ బోర్డు సీనియరు పదవాన అధికారిగా ఈ వ్యాన రచయిత ఆ ప్రాంతాన్ని సర్వేచేయడం జరిగింది. విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో 2,800 చదరపు మైళ్ళ ఏజెన్సీ పర్వత ప్రాంతం వున్నది. ఇక్కడ సాలీనా వర్షపాతం 60 నుంచి 70 దాకా వుంది. దీని ఎత్తు 2,500 నుంచి 3,400 దాకా ఉన్నది. అందుచేత ఇవన్నీ కాఫీసాగుకు చాలా అనుకూలంగా వున్నాయి. భూమధ్యరేఖ ప్రాంతంలో చేరివున్న ఈ ప్రాంతంలో పగటిపూట గరిష్ఠఉష్ణోగ్రత 81.90 నుంచి 93.60 వరకున్నా కనిష్ఠ ఉష్ణోగ్రత 45.50 నుంచి 65.90 వరకున్నా వున్నందున దీని వాతావరణం విషయంలోను, ఎత్తు విషయంలోను భారతదేశంలోని కాఫీ పండే ఏ ఇతర ప్రాంతంలోనైనా పోల్చదగి వున్నది.

సాధారణంగా ఈ దేశాలు లోతుగాను, సూక్ష్మరంధ్రములు గలిగి నీరవంతమైన ఒండ్రుమట్టితో వుండడంచేత కాఫీ సాగు దరుకు బాగా తగినవి. పదగలివానలు, ఆ తర్వాత చలినవి వర్షాలు ఈ ప్రాంతాలలో కాఫీ పండించానికి బాగా దోహదపడుతాయి.

అదివాసుల ఆర్థిక పరిస్థితి పెంపొందించడం

ఈ ప్రాంతాలలో కాఫీ పెంపకాన్ని ఉద్దేశించడంలో రెండు దంపత్రర కారణాలు ఉన్నవి. మొదటి ప్రధానమైన రంపాన్ని పోల్చుకూడా చేరివుంది. ఈ ప్రాంతంలో అర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడిన అదివాసులు నివసిస్తున్నారు. మారుమూల ప్రాంతాలలోని కొండదొరలవారికి ఉపాధిని కలిపించడంద్వారా వారి జీవన ప్రమాణాన్ని పెంపొందించడంకోసం ఈ పథకం ఉద్దేశింపబడింది. ఎన్నో సదుద్దేశాలతో ఈ పథకం తలపెట్టబడింది. సంవత్సరం పొడుగునా కాఫీ సాగుబడి వివిధ పనులను కొనసాగించడానికి ప్రతి వంద ఎకరాలకు కనీసం 75 మంది కూలీలవసరం ఉంటుంది. ఈ విధంగా కాఫీ సాగుబడి పథకాలు ఎక్కువమందికి జీవోపాధి కలిపిస్తున్నాయి, పని తావకాశాలను కల్పించడమే కాకుండా, వ్యక్తి ఆదాయం రెండు నూడు రెట్లకు పెరుగుతుందని కూడా అంచనా వేయబడింది. ఈ విధంగా దీని ఆ ప్రాంతం నుంచి జీవన ప్రమాణాన్ని పెంపొందించడం కూడా జరుగుతుంది. పై అర్థిక ప్రయోజనాలకు అదనంగా తక్కువ గృహవసతి, శుభ్రమైన మంచినీరు, తదితర పారిశుద్ధ్య వసతుయాలు కూడా సమకూర్చబడ్డాయి.

కాఫీ సాగువల్ల నేల కోరివేత నిరోధం

కాఫీ మొక్కల పెంపకంలో ఎకరానికి 600 నుంచి 800 వరకు కాఫీ మొక్కలను నాటి. వాటికిరోదు అందులో నార్లవ వంతు చెట్లనీడన పెరిగే పేరే మొక్కలను నాటడం జరుగుతుంది. దెంచి ఓరనింగు, కాంటర్ ప్లాంటింగులవల్ల తీవ్రతలాన్ని నీటి ప్రవాహం అరికట్టబడుతుంది. ప్లాంటన్ కాఫీ భూమిపై ప్రత్యక్షంగా వాన పడడాన్ని నిరోధించడం మ్మాత్రమే కాక నేల కుదుళ్ళ ద్వారా భూసారకణాలను బంధిస్తుంది. ఇలాంటి పరిస్థితులలో భూసారకణాలు విడిపోవడం, కొట్టుకపోవడం సాధ్యంకాదు. ఈ విధంగా భూమి కోరివేత నివారింపబడుతుంది.

తోడులేక మార్కెటింగ్ వ్యవసాయం బాగా దెబ్బతిన్నా కొట్టుకపోయిన భూభాగాలను బాగుపరిచడానికి కూడా కాఫీ మొక్కల సాగు తోడ్పడుతుంది. కూడా మనం చెప్పవచ్చు. ఏడాది విడిచి ఏడాది నీళ్ళ పట్టి చెట్టు నుంచి చెట్టుకుపోకి కట్టల్స్ చేయడం అత్యంత వ్యవసాయ సాగు అలవాటును అలవరచుకొనడం. మామిడి పైర్లకు బదులు యూకలిప్టస్ నీళ్ళపరచడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవడానికి అవకాశం కలుగుతుంది. పైపైనప్పటికి పాలా విధానమైన ఈ వనరులను పెంపొందించడానికి అనేక చర్యలు జరుగుతున్నవి. సమగ్ర అంగీకరించింది. కాని ప్రస్తుత పరిస్థితులలో పోలిస్తే పెట్టుబడి లాభదాయకమైనదిగా కనిపిస్తుంది.

ఈ విధంగా మామిడి కోరివేత నివారణకు దాగుచేయడానికి ఇది ఒకటే మార్గం అన్న వాస్తవాన్ని మ్మాత్రం ఒప్పుకోక తప్పదు.

కాఫీకి సంబంధించిన ఆర్థిక విషయాలు

నాట్లువేసిన మూడు సంవత్సరాలకు కాఫీ కాపుకు వస్తుంది. ఈ మూడేండ్లకాలము ఎకరాకు సాగు ఖర్చులక్రింద రు. 15,000 నుంచి రూ. 20,000 వరకు పెట్టుబడి పెట్టవలసి వుంటుంది. నాలుగో ఏటా, అయిదో ఏటా నాలుగు నుంచి అరు హుండ్రెడు పెయిట్లు దిగుబడి అవుతుందని అనుకోవచ్చు. ఎనిమిదవ సంవత్సరం నుంచి పూర్తి దాగా పెరిగి పగటున ఎకరానికి సంవత్సరానికి ఎనిమిది నుంచి పది హుండ్రెడు పెయిట్ల దిగుబడి లభిస్తుంది. ప్రస్తుత ధరల ప్రకారం కాఫీని ప్రతి హుండ్రెడు పెయిట్లకు రు. 150 నుంచి రు. 180 వరకు అదాయం లభిస్తుంది. నాలుగవ సంవత్సరం నుంచి సాగుకోసం అయ్యే ఖర్చులక్రింద ఎకరానికి రు. 500 నుంచి రు. 700 వరకు ఖర్చవుతుంది. ఈవిధంగా ఒక్కొక్క ఎకరానికి రూ. 800 నుంచి 800 వరకు అదాయం వస్తుంది. అట్టి లాభదాయకమైన ఆ దాయాలు జాగ్రత్తగాను, గిట్టుబాటుగాను పెంపకం చేస్తే, శాస్త్రీయంగా ఒర్పిహార్వెస్ట్ మ్మాత్రమే లభ్యమౌతాయని ఈ సంవత్సరాలలో స్పష్టపరచవలసిన అవసరం వుంది.

రాష్ట్రంలో కాఫీ దిగుబడి

1961 జూలైలో 170 ఎకరాలలో వేయబడిన కాఫీనాట్లు 0.75 అంగుళాల నుంచి 1.30 అంగుళాల మేరకు వర్షం పడ్డందువల్ల 1968 ఏప్రిల్‌లో దిగుబడించాయి. ప్రస్తుతం కొత్తగా కొలకు వచ్చిన ఈ పంట వల్ల 6 టన్నుల శుభ్రమైన కాఫీ దిగుబడి కాగలదని అంచనా వేయబడింది. రాబోవు సంవత్సరంలో పండబోయే కొత్తమొక్కల ప్రోత్సాహకరంగా వుంది. వచ్చే పంటవల్ల సుమారు రేచులకరూపాయల విలువగల 60 టన్నుల దిగుబడి వుండగలదని భావించబడుతున్నది. ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 400 ఎకరాలలో నాట్లు వేసిన కాఫీ వచ్చే నాలుగుసంవత్సరాలలో కాపుకు వచ్చి సుమారు రు. 5,12 లక్షల ఆదాయం వచ్చి 160 టన్నులకాఫీ దిగుబడి కాగలదని భావించబడుతున్నది. పై పంటను పోషించడానికి ఏడాదికి సుమారు మూడువందల 3.00 లక్షల ఖర్చు అవసరమవుతుంది.

1963 జూలైలో ఈ పథకం నందర్శించిన కాఫీ బోర్డు పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎ.వి.పోక్కన్ ఈ పొలాల పెరుగుదలను, నిండు లక్షణాలను గుర్తించారు. లభ్యమైనచోట పరిశీలనలను, ఈ ప్రాంతపు కాఫీ పండించడానికి అనువైన రాష్ట్రంగా ఉన్నదని అభిప్రాయపడ్డారు.

కంకిపాడు ప్రాంతంలో కృష్ణాప్రతి సాగు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, ఏప్రిల్ 13— కంకిపాడు ప్రాంతంలో ఈ ఏడాది ఎ. సి. 122 కృష్ణా ప్రతి ముమ్మరంగా సాగు జరిగినదని, దు2,800లదుసబ్సిడీ కింద రైతులకు అందచేయడం జరిగినదని కాటన్ శ్రీ అసిస్టెంట్ శ్రీ జి. వి. కృష్ణారావు తెలియచేశారు.

గత సంవత్సరం పి. 216 ఎస్ రకం ప్రతి సాగు జరిగినదని, ఈ సంవత్సరం అదనంగా ఎ. సి. 122 ప్రతి కూడా దాసార్వా పంట తరువాత వేశారని, కంకిపాడు, పోలవరం, లోతువల్లూరు, తరిగొప్పులలో రెండు రకాల ప్రతి రోటలు వేశారని శ్రీ కృష్ణారావు అన్నారు.

అసిస్టెంట్ కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారావు కంకిపాడు ప్రాంతంలోని ప్రతి రోటలను పరిశీలించి హర్షం వెలిబుచ్చారు.

బందరు రోటరీ క్లబ్బు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 13—స్థానిక రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశం క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన మొన్న జరిగినది.

నూతన సంవత్సరానికి క్లబ్బు అధ్యక్షులుగా డాక్టర్ ఎస్. సి. ఎస్. పాండురంగారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. వి. రామకృష్ణ కాత్రి, సెక్రటరీగా శ్రీ అడపా రాజేశ్వరరావు నాయుడు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ డి. వాసుదేవరావు, కోశాధికారిగా శ్రీ పంకా యుల సుబ్బారావు, సార్జంట్ ఎట్ అర్మ్సుగా శ్రీ ఎం. వి. వీరాస్వామిరావు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పి. జగన్మోహనరావు, వెన్నా గోపాలకృష్ణయ్య, డాక్టరు మొగిలిశెట్టి సుబ్బారావు, డి. కృష్ణమటగా, టి. రామచంద్రరావు, టి. వి. శాస్త్రారావు, టి. రాధాకృష్ణ రెడ్డిగారు ఎన్నికయారు.

బులిటెన్ ఎడిటరుగా శ్రీ ఆర్. టి. ఎస్. ఎస్. వాసుదేవశర్మ వ్యవహరిస్తారు.

పృథ్వీరాజ్‌కపూర్ జన్మదినోత్సవం

బందరు, ఏప్రిల్ 13—స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాసమితి అధ్వర్యాన లయన్స్‌క్లబ్బు గోడెన్ జూబ్లీహాలులో సమితి ప్రెసిడెంటు శ్రీ కోకా నారాయణస్వామి నాయు అధ్యక్షతన "సద్గుణ భూషణ" శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ 64 వ జన్మదినోత్సవం మొన్న జరిగినది.

వృద్ధ రంగస్థలనటుడు శ్రీ విన్నకోట ఉదయభాస్కరరాజు ప్రసంగిస్తూ, ప్రతిభనటుడు శ్రీ పృథ్వీరాజ్ సామర్థ్యాన్ని, క్రమశిక్షణను అలవరచుకోవలెనన్నారు. శ్రీ పాలవర్తి వీరాలమారావు ఉపన్యసిస్తూ, భారత చరిత్రలో శ్రీ పృథ్వీరాజ్‌కపూరు ప్రధాన పాత్రలు ధరించి చరిత్రలకు జీవంపోశారన్నారు.

వేదికపై శ్రీ మల్లాది సూరిబాబు, శ్రీ సి. ఎస్. నార

పీకింగ్ అనుకూలమైన అజ్ఞాత నాగ వర్గాల వైఖరులలో మార్పు

కోహిమా, ఏప్రిల్ 13—

అజ్ఞాత నాగ నాయకులలో పీకింగ్ అనుకూలమైన "ఫెడరల్ గ్రూప్" వర్గంలో కొంత పునరాలోచన జరుగుతున్నట్టు నిన్న ఇక్కడ శాంతి పరిశీలక బృందం కన్వీనర్ డాక్టర్ ఎం. ఆరామ్ తెలియజేశారు.

బాగతూమి సమస్యను పరిష్కరించడానికి రాజకీయ పంచ్రతిపాదనలను పునరుద్ధరించే విషయమై తమ వైఖరిని గురించి నూతన దృక్పథంతో ఈ వర్గం పరిశీలిస్తున్నట్టు డాక్టరు ఆరామ్ సూచించారు.

చెకోపాంగ్, అవో ప్రాంతాలను సందర్శించి, ఫెడరల్ గ్రూప్ నాయకులతో సమావేశం జరిపి వచ్చిన పిదప తన అభిప్రాయాలను వెల్లడిస్తూ డాక్టరు ఆరామ్ ఈ విషయాన్ని చెప్పారు.

విప్లవవర్గం నాయకులు హుగ్ హాట్ మజాయ్, న్యాట్ స్యూలు తమ వైఖరిని ఇటీవలే మార్చుకొన్నారని, స్వతంత్ర నాగరాజ్యం నిర్మాణంపై వారు ఇప్పుడు పట్టుపట్టడంలేదని అయన చెప్పారు.

భారత ప్రభుత్వానికి నాగ్రవాదులు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని తనుగా సడం పట్ల వారు ఆసక్తిని చూపుతున్నట్టు అయన వెల్లడించారు.

ఇది ఇలావుండగా న్యూయన్‌సాంగ్ జిల్లాలో మరి నలుగురు అజ్ఞాతనాగ వర్గం సభ్యులు తమ ఆయుధాలతో అధికారులకు లొంగిపోయినట్లు నిన్న ఇక్కడకు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఎరువుల దిగుమతి 210 కోట్ల మేరకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— 1969—70 వ సంవత్సరంలో రసాయనపు ఎరువులను దిగుమతి చేసికోవడానికి 210 కోట్ల రూపాయల మేరకు విదేశ మారకద్రవ్యాన్ని కేటాయించగలరని భావిస్తున్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఎరువులు, వాటికిగల గిరాకీకి మధ్య లేదాను తొలగించడానికి ఇట్టి దిగుమతి అవసరమని అభిప్రాయపడుతున్నారు.

దిగుమతులలో అధికభాగం యూరియా, అమోనియం సల్ఫేట్, కాల్షియం అమోనియం నైట్రేట్ రూపంలో వుండగలదు.

నైట్రోజన్, పాస్ఫేట్ల కొరతను నివారించడానికి మిశ్రమపు ఎరువులను కూడా పరిమితంగా దిగుమతిచేసికొనగలదు.

కొత్త ఫ్యాక్టరీల అవసరాలను తీర్చడానికి ఎన్. పి. కె. మిశ్రమపు ఎరువులను కూడా సమకూర్చి చేసికొంటుంది.

వ్యవసాయ కార్యక్రమంలో రసాయన ఎరువుల వినియోగంలో వివిధ రాష్ట్రాలకు కోటాను కూడా దిగుమతి చేసికొంటుంది.

బెంగాల్ బంద్‌పై శ్రీ చవాన్ వ్యాఖ్య

కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— ఏప్రిల్ 10 వ తేదీన బెంగాల్ బంద్ జరిగిందని హోం మంత్రి శ్రీ చవన్ మొన్న లోకసభలో ప్రకటించడంపై కమ్యూనిస్టుపార్టీ నిన్న తీవ్రమైన ఆందోళన వ్యక్తపరిచింది.

సంయుక్త బెంగాల్ యునైటెడ్ ప్రంట్ ప్రభుత్వంపై విస్కారణంగా హోం మంత్రి అరోపణలు చేశారని, అయితే కార్మికులను "హత్య" చేసిన పోలీసులపై కక్షిత్తు చూపు అనేదేదని కూడా పార్టీ ఒక తీర్మానంలో పేర్కొన్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎడమిడి రోజుల నుంచి జరిపిన సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

బెంగాల్‌లో పోలీసు చర్యల దర్యాప్తును రాష్ట్రంచే కమిషన్ నియామకం

కలకత్తా ఏప్రిల్ 13— 1967 నవంబరు 20 వ తేదీన బెంగాల్ ఐక్య సంఘటన మంత్రివర్గం బర్తరఫ్ అయినప్పుడు ఐక్య సంఘటన ప్రారంభించిన ఉద్యమాన్ని అణచడంలో పోలీసులు ప్రదర్శించిన దౌర్జన్యాలను దర్యాప్తుచేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం త్వరలో దర్యాప్తు సంఘాన్ని నియమించగలదని నిన్న ఇక్కడ హోంశాఖ ప్రతినిధి తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రతి ఏడాది మే ఒకటి సెలవు

కలకత్తా, ఏప్రిల్ 13— ప్రతి సంవత్సరం మే ఒకటవ తేదీన సెలవు దినంగా పశ్చిమబెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రకటించింది.

ఈ విషయంపై ప్రభుత్వం ఒక వక్రత ప్రకటన చేస్తూ, మే ఒకటినాడు తన పని వాతిచే పని చేయించినందుకు దాదాపు కైనా అవాడు ఎంచేసినందుకు రోజున్న అధిక వేతనం చెల్లించాలని వివరించింది.

అస్పృశ్యతా సమస్య పరిశీలనకు సభ

శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన సన్నాహక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— అస్పృశ్యత సమస్యకు సంబంధించి ఒక నివేదిక ఏర్పాటు చేసే విషయం శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన ఇక్కడ ఒక సన్నాహక సంఘం ఏర్పాటుచేశారు.

సంఘం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, నివేదిక అస్పృశ్యుల విద్యాభివృద్ధికి సంబంధించిన చట్టం శీఘ్రతరంగా, సమర్థంగా అమలుచేయడానికి అవసరమైన మార్పులను సూచిస్తుంది అస్పృశ్యులకు సంబంధించి దేశంలోని వివిధ ప్రాంతాల పరిస్థితులపై సంఘం సర్వే జరుపుతుంది.

హరిజనులు, దళితులు ఆర్థిక అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సత్వరం రూపొందించగలదు.

గ్రహాంతర యానంలో ప్రయోగాలు

సోవియెట్ యూనియన్ కొత్త కార్యక్రమం

మాస్కో, ఏప్రిల్ 13 — చంద్ర, శుక్ర, అంగారక గ్రహాలకు యాత్రలు జరపడానికి వీలుగా భూమిచుట్టూ తిరిగే వేదికలమీద రోదసీనౌకల సమాగమాన్ని సాధించడానికి సోవియెట్ యూనియన్ తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్టు రోదసి వీరుడు లోటస్ ఒలినోవ్ నిన్న తెలియజేశాడు.

అంతర్జాతీయ రోదసీ పరిశోధన దినోత్సవం సందర్భంలో ప్రత్యేక వ్యాసంగా ప్రచురితమైన ఒక ఇంటర్వ్యూలో శ్రీ ఒలినోవ్ సోవియెట్ యూనియన్ చంద్రమండలానికి మానవుని పంపే ప్రయోగాన్ని నిర్వహించడం ఎప్పటిలోగా సాధ్యపడగలదో సూచించలేదు.

సోవియెట్ రక్షణ మంత్రిత్వశాఖ వార్తాపత్రిక "క్రాస్నాయా జెద్జా" ఈ ఇంటర్వ్యూను ప్రకటించింది.

తాము పరిశోధనలు కొనసాగించగలమని, కొత్త ప్రయోగాలు జరపడానికి సంసిద్ధం కాగలమని ఒలినోవ్ తెలియజేశారు.

క్రిందటి జనవరిలో కక్ష్యలో రెండు సోయుజ్ రోదసీ నౌకలను అనుసంధించి, ఒక నౌకలో నుంచి మరొక దానిలోకి మనుష్యులను మార్చే ప్రయోగాలను నిర్వహించిన సభ్యుడు రోదసీ యాత్రికులలో శ్రీ ఒలినోవ్ ఒకరు.

భూమి చుట్టూ తిరిగే సోయుజ్ నౌకలను అనుసంధానం చేయడం సుసాధ్యమని ఆ ప్రయోగం ద్వారా రుజువైనట్లు సోవియెట్ రోదసీ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

మైసూర్‌లో వ్యవసాయ విప్లవం

ముఖ్యమంత్రి వివరణ

బెంగుళూరు, ఏప్రిల్ 13— రాష్ట్రంలో ఇటీవల వ్యవసాయ విప్లవం వస్తున్నట్టు కాన గమనించినట్టు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన మైసూర్ రాష్ట్ర రైతుల పదస్సుకు అధ్యక్షత వహించారు.

పేద పాడుపడ్డ పరకాలకు అర్థిక వనరులు సమీకరించడానికి పెక్కు ప్రయత్నాలు చేస్తున్నట్లు శ్రీ పాటిల్ చెప్పారు.

పేద్దవు పరకాలను కేటాయించడం చేయడానికి ఇతర అభివృద్ధి పరకాలకు కేటాయించిన ధనాన్ని మళ్లించడానికి కూడా రాష్ట్రం వెనకాడలేదని ఆయన అన్నారు.

బాణిజ్య ప్రసారాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆకాశవాణి మద్రాస్, తిరుచ్చి కేంద్రాల ద్వారా తమిళభాష ప్రసరమవుతోందని రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ టి. కె. గుర్బాల్ తమిళంలో ప్రసంగించినట్టు మద్రాసు వార్త.

"ఉత్తరాదివారు దక్షిణాది భాషలు నేర్చుకొనాలి"

రాయ్‌బరెల్లీ సభలో ప్రధాని హితవు

రాయ్‌బరెల్లి, ఏప్రిల్ 13—

దక్షిణ దేశ భాషలను నేర్చుకొనవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిర నిన్న ఉత్తరదేశ వాసులకు హితవు చెప్పారు.

సమీపంలోని ఈ ఉపఖండంలో ఏ ప్రాంతపు ప్రజలు కూడు వస్త్రదాయకమైన స్థితిలో వున్నారని భావించకూడదు పుట్టిడికి భాషల అర్థయినంలో జరుపుకు ఉత్తర, దక్షిణ దేశవాసులు సమానంగా భరించాలని కూడా అమె అన్నారు.

కమలా నెహ్రూ నర్సింగ్ హోమ్‌కు శంకుస్థాపన చేస్తూ ప్రధాని అలా పేర్కొన్నారు.

ఈ పాఠశాలను భారతీయ సేవా సంస్థాన వారు నిర్వహిస్తున్నారు.

దక్షిణాత్యులు జాతీయ భాష అయిన హిందీని నేర్చుకొనవలసి రాగా ఉత్తరదేశ వాసులు దక్షిణ భాషలను నేర్చుకొనడం సముచితం కాగలదని అమె సూచించారు.

ఉర్దూ భాషను బోధించడంలేను, అభివృద్ధి చేయడంలో ప్రోత్సహించాలని, ఆ భాష సజీవమైన మధురభాష అని కూడా ప్రధాని అన్నారు.

అమె తమ నియోజకవర్గంలో పర్యటించారు.

ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగిన తరువాత తమ నియోజకవర్గమైన రాయ్‌బరెల్లిలో ప్రధాని ఇందిర పర్యటించడం ఇదే ప్రథమం.

పిక్కా పథలో ప్రసంగిస్తూ, విద్య ఆర్థిక, సామాజిక సమస్యలను ప్రస్తావించారు.

కేవలం ఆర్థికరంగంలో అభివృద్ధి సాధిస్తే చాలదని, అసియాలో ఇతర పక్కన వున్న దేశాలతో సమాన స్థాయికి చేరాలని, దీనిని సాధించడానికి దేశంలో అత్యవసరమైన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్పత్తిని పెంచాలని అమె మాటిచారు.

అర్థికాభివృద్ధికి అహోరాత్రులు శ్రమించి వ్యయంసమృద్ధత కీలక కాంశమని. కనుక ఈ అహోరాత్రులు పెంచవలసి అమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు తూర్పుగా 34 కిలో మీటర్ల దూరంలో వున్న జాల్మాపట్ట ఓడ్ ఇరిగేషన్ పథకం ప్రారంభోత్సవం చేశారు.

పికోడ్ గాంధి కాలేజీలో పైన్సు విభాగం నడపడానికి శంకుస్థాపన చేశారు.

ఉత్తర ప్రదేశ్‌లో అణు విద్యుత్కేంద్రం ఏర్పరచాలన అభ్యర్థనను ప్రస్తావిస్తూ, ఏర్పరచేందుకు సానుకూలతలే వుంటే గోరఖ్‌పూర్ విద్యుత్ అవసరాలను అణు విద్యుత్కేంద్రం తీర్చగలదని ప్రధాని అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితి విడుదలన్న ఈ ఎదు బాగున్నదని అమె పేర్కొన్నారు.

కొత్త కేంద్ర జలవిద్యుత్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మాట్లాడుతూ దేశంలో 60 లక్షల బావులు వున్నాయని, అయితే, పదిలక్షల బావులకే విద్యుత్తు సప్లయి చేయడం జరిగిందని, కడచిన 20 ఏళ్ళలోను 67 లక్షల గ్రామాలకు విద్యుత్తు సప్లయి చేయడం జరిగిందని అన్నారు.

శ్రీ కృష్ణమీనన్‌కు కాంగ్రెస్ అభ్యర్థి పోటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— మిడ్నాపూర్ నియోజకవర్గంనుంచి లోకసభకు జరగనున్న ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కృష్ణదాస్ రాయ్ పోటీచేస్తారు.

ఈ నియోజకవర్గంనుంచి యునైటెడ్ ఫ్రంట్ పద్దతులో శ్రీ వి. కె. కృష్ణమీనన్ పోటీచేస్తున్నారు.

కాలజ్ఞాన తత్వాలు—3

"అన్ని కారాలలో ఏ కారం గొప్ప, బ్రహ్మంగారూ!"
"అన్ని కారాలలో అధికారం గొప్ప, సిద్ధయ్యగారూ!"

ప్రధాని చేసిన పొరపాటు

రాజీనామాకు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఒప్పించక పోవడమని శ్రీ బాజ్‌పాయ్ అభిప్రాయం

కరీంనగర్, ఏప్రిల్ 13—

రాజీనామా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ప్రధాని ఒప్పించివుంటే, సమస్యా పరిష్కారానికి అనువైన వాతావరణం ఏర్పడ్డానికి దోహదం లభించి వుండేదని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా కోర్కెను ప్రస్తావిస్తూ, అస్సాంలో కొండ రాష్ట్రం ఏర్పరచాన్ను ప్రతిపాదన అట్టి మరికొన్ని అభ్యర్థనలకు దారితీసిందని. అస్సాంలో కొండ రాష్ట్రం ఏర్పాటును సమర్థించేవారు తెలంగాణా రాష్ట్ర స్థాపనకు వ్యతిరేకించకపోవచ్చునని, అయితే రాజ్యాంగం ఇట్టి ఉపరాష్ట్రాలు ఏర్పడడాన్ని మందుగా ఊహించలేకపోయిందని అయన పేర్కొన్నారు.

ఇప్పుడు భాషా రాష్ట్రాల వ్యవస్థనే తెలంగాణాలో సవాలుచేయడం జరుగుతున్నదని, ప్రధాని చేసిన ప్రతిపాదనలు ఆ ప్రాంతంలో పరిస్థితిని మెరుగుపరచడం గురించి ఆసుమానించవలసి వస్తున్నదని, ఇది ముఖ్యంగా రాజకీయ సమస్య, అందుచేత రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని అని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేసేందుకు ప్రధాని ఒప్పించి వున్నట్టయితే సమస్యా పరిష్కారానికి అనువైన వాతావరణం ఏర్పడడానికి దోహదకరమై వుండేదని జనసంఘ్ అధ్యక్షులు చెప్పారు.

నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, దిగజారిపోతున్న కేంద్రం, రాష్ట్రాల సంబంధాలను అభివృద్ధిపరచేందుకు అంతరరాష్ట్ర సంఘాన్ని ఏర్పరచడం ఒక్కటే రాజ్యాంగబద్ధమైన పద్ధతి అని, భవిష్యత్తులో వివాదాలను వివారించే సమిత్తం గవర్నర్ల విచక్షణాధికారాలను కూడా నిస్పక్షంగా నిర్వచించగలదని ఆయన సూచించారు.

విధుల కేటాయింపుకు సంబంధించి రాష్ట్రాలకు సంతృప్తికలిగే విధంగా వాటిని క్రమబద్ధంచేసే విషయం సైతం కమిషనను కోత్వరం చేయాలని అయన చెప్పారు.

'తెలుగు దేశం రెండుగా వుండడమే మంచిది'

చింతపల్లిపాడు సభలో ఆచార్య రంగా స్పష్టీకరణ

గుంటూరు, ఏప్రిల్ 13— ఇక్కడకు సమీపాన గల చింతపల్లి పాడులో జరిగిన బహిరంగ సభలో అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్. జి. రంగా ఇటీవల ప్రసంగిస్తూ, "1955లోనే తెలంగాణా వేరుగా ఉండడం మంచిదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడ్నాను. అలాగాదని కలసిన కలయికను కూడా కాంగ్రెసు నాయకత్వం స్థిరపరచలేక, ప్రజలమధ్య కలతలను అనుమానాలను పెంచినది, ప్రస్తుత దేశ పరిస్థితులనుబట్టి తెలుగుదేశం ఒక్కరాష్ట్రంగా ఉండడంకంటే రెండుగా ఉండడమే మేలు" అని అభిప్రాయపడ్డారు.

"ఇద్దరు ముఖ్యమంత్రులు వేరువేరుగా ప్రాజెక్టులకు, కోటాలకు, అభివృద్ధి కార్యక్రమాలకై కేంద్రంపై తగవులాడవచ్చు. ప్రాంతీయ అభివృద్ధిని సాధించుకోవడానికి వేరువేరు ప్రభుత్వాలు ఎక్కువగా ఉపయోగపడవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

"పోగాకు సమస్యలను శ్రీ రంగా ప్రస్తావించి, రైతులు కేంద్ర ప్రభుత్వంపైన పోరాటానికి సిద్ధపడితేనే వీనా సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించారు.

సభకు కాసనసభ్యులు శ్రీ కందిమళ్ళ బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, శాసనసభకు ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ, "ప్రస్తుత పరిస్థితులకు బాధ్యత వహించవలసినది ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డియనప్రభుత్వంమాత్రమే" అని స్పష్టీకరించారు.

శ్రీయుతులు బి. వి. శివయ్య, ఎం. రామమూర్తి, మూలెంపాటి వెంకయ్య ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

హుజూరాబాద్‌లో విద్యార్థుల అరెస్టు

హుజూరాబాద్, ఏప్రిల్ 13— కొమ్మిదవ తేదీన ఇక్కడ విద్యార్థి నాయకుడు శ్రీ ఎన్. సుధాకర్ రెడ్డితో సహా అరుగురిని అరెస్టుచేశారు.

వీరు ప్రత్యేక తెలంగాణావాదులు.

'కేంద్రానిది ఏకపక్ష నిర్ణయం'

శ్రీ కృష్ణమోహన్ విమర్శ

సందిగామ, ఏప్రిల్ 13— రాష్ట్ర జనసంఘం నాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ వేదాంత ప్రకటనచేస్తూ తెలంగాణా విషయంలో కేంద్ర ఉన్నతాధికార సంఘాన్ని విడుమిందడం హర్షణీయమే అయినప్పటికి, ప్రస్తుత పరిస్థితులలో అది సంపూర్ణ పరిష్కారం మాత్రం కాదన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల మధ్య పదవగాహనకోసం, సామ్యకోసం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తక్షణమే తమ పదవినుంచి వైదొలగడం అత్యంతావశ్యకమని అయన తమ ప్రకటనలో స్పష్టీకరించారు.

ఏకపక్షంగా కేంద్రం తన నిర్ణయాలను ప్రజలపై రుద్దడం శోచనీయమైన విషయమని, ఈ విషయంలో రానున్న నివేదికలు కేంద్రమే పూర్తి బాధ్యత వహించవలెనని శ్రీ కృష్ణమోహన్ హెచ్చరించారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు సమావేశం

వరంగల్లు, ఏప్రిల్ 13— తెలంగాణా ఆందోళనగురించి, చర్చించి తగు నిర్ణయాలను తీసుకోవడానికై వరంగల్లు జిల్లా కాంగ్రెసు సర్వసభ్య అసాధారణ సమావేశం 19వ తేదీ ఉదయం 11 గంటలనుంచి హనుమకొండలో జరుగుతుందని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కె. వెంకట్రామారెడ్డి తెలియచేశారు.

సమావేశానికి సర్వశ్రీ కాకాని వెంకటరత్నం, కె. చొక్కారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టరు ఎం. చెన్నారెడ్డి ప్రభృతులు హాజరవుతారు.

కదిరి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

కదిరి, ఏప్రిల్ 13— అనంతపురంజిల్లా కదిరి మునిసిపల్ కౌన్సిల్‌వారు మొన్న చెయిర్మన్ శ్రీ కె. వి. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ కింది విధంగా తీర్మానించారు.

"ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికే కాక, సోదర తెలంగాణా ప్రజల అభివృద్ధికికూడా గొడ్డలి పెట్టు కాగలదు. కనుక, ఆ వాదం అవాంఛనీయం. ఆంధ్ర ప్రజలకు అరిష్టదాయకం"

"ప్రాంతీయ అసహనతలను తొలగించి రాష్ట్ర ప్రజలలో భావ సమైక్యత, సోదర భావం పెంపొందించవలయడానికి తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను, పెద్దమనుష్యుల ఒప్పందాలను వెంటనే అమలు జరపాలి"

"కరవు కాటకాలకు నిలయమైన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి." అన్నారు.

వర్తమాన దేశాల ఎగుమతుల ధరల స్థిరీకరణ

పియర్సన్ కమిషన్ నిర్ణయం

కౌలాలంపూర్, ఏప్రిల్ 13— వర్తమాన దేశాలు ఎగుమతిచేసే సంప్రదాయక వస్తువుల స్థిరీకరణకు చర్యలు గైకొనాలనే మౌతనను ప్రపంచ బ్యాంకు నియమించిన పియర్సన్ కమిషన్ అమోదించింది.

ఈ విషయం మలేసియా వాణిజ్యశాఖ మంత్రి డాక్టర్ టిమ్ స్వీయిన్ వెల్లడించారు.

పియర్సన్ కమిషన్ సమావేశం ఇటీవల సింగపూరులో జరిగింది.

కంబోడియాతో అమెరికా దౌత్య సంబంధాలు

పునరుద్ధరణకు ప్రయత్నాలు

వాషింగన్, ఏప్రిల్ 13— కంబోడియాలో మూడేళ్ళ క్రితం రద్దు అయిన దౌత్యసంబంధాల పునరుద్ధరణకు అమెరికా కొత్తగా నిన్న చొరవ తీసుకొన్నది.

కంబోడియా పర్యవేక్షక ప్రతినిధి, ప్రాదేశిక సమగ్రతను, తాటస్థ్యాన్ని పరిహరించను అమెరికా గుర్తిస్తుందని ఆస్ట్రేలియన్ రాయబారి ద్వారా కంబోడియాకు పంపిన సందేశంలో అమెరికా హామీనిచ్చింది.

ఇండో-నేపాల్ సంబంధాల అభివృద్ధి

ఖట్మండూ కాన్సుల్ జనరల్ వివరణ

కలకత్తా, ఏప్రిల్ 13— అనాదికాలం నుంచి ఉభయదేశాల స్నేహ బాంధవ్యాన్ని పెంపొందించడానికి, ఒకరి భాషలను మరొకరు అధ్యయనం చేయడం, తద్వారా ఒకరి భావాలను ఒకరు అర్థంచేసుకోవడం పాదోపాధిగా దక్షిణ కలకత్తాలోని నేపాల్ కాన్సుల్ జనరల్ మేజర్ జనరల్ సి. ఎన్. లామా నిన్న ఉద్ఘాటించారు.

నేపాల్ భారత సంగభాషా ప్రచార సమితి 37వ వార్షికోత్సవాన్ని గావిస్తూ, ప్రతిభావరిస్పర అవగాహనకు దోహదకారి కావడం చేత ఏ భాషనట్ల నేపాలీకు అనూయలేదని అయన అన్నారు.

హైడ్రోజన్ బాంబు శక్తి వినియోగం

రష్యాలో ప్రయోగాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 13— హైడ్రోజన్ బాంబు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంలో సోవియెట్ శాస్త్రవేత్తలు కొంతవరకు సఫలకృషిచేసినట్టు కన్పిస్తున్నది.

రష్యా, అమెరికా, మరికొన్ని దేశాల శాస్త్రవేత్తలు హైడ్రోజన్ వాయువును 500 లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా వేడి చేస్తున్నారు. అయితే 3000 లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడిచేసిన పక్షంలో సత్ఫలితాలు రావచ్చునని శాస్త్రవేత్తల అంచనా.

పాకిస్తాన్‌లో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

రష్యాతో చర్చలకు ప్రతినిధివర్గం మాస్కో పయనం

రావల్పిండి, ఏప్రిల్ 13— పాకిస్తాన్ పరిశ్రమల శాఖ కార్యదర్శి నాయకత్వాన అయిదుగురు సభ్యులుగల ప్రతినిధివర్గం నిన్న మాస్కోకు వెళ్ళింది.

కరాచీవద్ద ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని గురించి వీరు రష్యన్ నిపుణులతో చర్చిస్తారు.

ఆత్మాహుతికి చెక్ మహిళ యత్నం

ప్రాగ్, ఏప్రిల్ 13— నైజీరియా మొదలియార్‌లో ఒలావా వద్ద 58 ఏళ్ళ ఒక స్త్రీ ఆత్మాహుతి చేసుకొనడానికి ప్రయత్నించినట్టు చెకోస్లొవాక్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "రూదే ప్రావో" వెల్లడించింది.

అమెకు కారిస్ గాయాల మూలంగా పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని వార్తా పత్రిక వివరించింది.

సింగపూర్—పోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలు

వార్సా, ఏప్రిల్ 13— పోలెండ్-సింగపూర్‌ల మధ్య రాయబారుల స్థాయి దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొనాలని నిర్ణయం జరిగింది.

సింగపూర్‌లో ఇంతవరకు పోలెండ్ తరపున వాణిజ్య ప్రతినిధి మాత్రమే వున్నారు.

రావల్పిండి, ఏప్రిల్ 13 — పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ముఖ్య సలహాదారునికి పదవీ భ్రష్టత ఏర్పడింది.

పాకిస్తాన్ సమాచార శాఖలో తన కార్యకలాపాలు అల్తాఫ్‌గౌహర్ తన డిప్యూటీకి అప్పగించి నెలరోజులు సెలవుమీద వెళ్ళారు.

ఈజిప్టు-ఇజ్రాయెల్ దళాల కాల్పులు

పెక్కుమంది టెల్‌అవీవ్ సైనికాధికారులు క్షతగాత్రులయినట్టు కయిరో పత్రిక వెల్లడి

కయిరో, ఏప్రిల్ 13—

సూయెజ్ కాల్వవద్ద నిన్న జరిగిన శతఘ్ని కాల్పులలో పెక్కుమంది ఇజ్రాయెల్ సైనిక ఉన్నతాధికారులు గాయపడినట్టు "అల్‌అహ్రామ్" వెల్లడించింది.

15 నిమిషాలసేపు సాగిన ఈజిప్టు-ఇజ్రాయెల్ దళాలమధ్య సూయెజ్ కాల్వవద్ద శతఘ్ని కాల్పులు జరిగాయి

పోరాటం ప్రజ్వరిల్లినప్పుడు ఇజ్రాయెల్ అధికారులు ఒక సమావేశంలో వున్నారని, ఆ సమావేశం స్థలంపై ఈజిప్టు శతఘ్ని కాల్పులు జరిగినవని ఆ పత్రిక పేర్కొన్నది.

ఈ వార్తను అధికారులు వెల్లడించకుండా దిగోదించారని కూడా ఆ పత్రిక అభిప్రాయపడింది.

ఇజ్రాయెల్ దళాలు ఇస్మాలియావద్ద ముందుగా కాల్పులు ప్రారంభించినట్టు కయిరో అరోపించింది. ఈజిప్టు దళాలు ఎదురుకాల్పులు జరిపాయి, ఈ పోరాటంలో టాంకులు కూడా పాల్గొన్నాయి.

ఈజిప్ట్ దళాల బలం

ఈజిప్టు సైనిక దళాలు ఈ సంవత్సరంలో సూయెజ్ కాల్వను దాటి దాడి చేయవచ్చని ఇజ్రాయెల్ మాజీ సైనిక గూఢచారి అధిపతి మేజర్ జనరల్ యెహుదా హరోవ్ హెచ్చరిస్తూ అన్నారు.

ఇలాట్‌పై రాకెట్ దాడి పాలస్తీనా కమాండోస్ జరపడం దృష్ట్యా జోర్డాన్‌లో మహాసభల అనంతరం ప్రకటిస్తారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులకు బాధ్యతల కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులకు ముగ్గురికి బాధ్యతలను కేటాయించారు.

ఇటీవల ప్రధాన కార్యదర్శిగా నియమితులయిన శ్రీ ఏ. వెంకటసుబ్బయ్య పరిపాలన, ప్రచురణ బాధ్యతలు నిర్వహిస్తాడు.

శ్రీ సాదిక్ అలీ పార్లమెంటరీ వ్యవహారాల అధికారి మేజర్ జనరల్ హనీఫ్ విభాగం చూస్తాడు.

డాక్టర్ ఎస్. డి. శర్మ అర్థసైనిక దళాల బాధ్యత నిర్వహిస్తాడు.

పూర్తి వివరాలు హైదరాబాద్ కాంగ్రెస్ కమాండోస్ జరపడం దృష్ట్యా జోర్డాన్‌లో మహాసభల అనంతరం ప్రకటిస్తారు.

ఈమని గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

తెనాలి తాలూకా, ఈమని గ్రామ పంచాయతీకి కావలసిన యీ దిగువ వివరించి నవి సప్లయిచేయుటకుగాను దిగువ పంతకము చేసినవారిచే గాని. వారిచల్ల అనుమతి పొందినవారిచే గాని ది. 22—4—1969వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు సీలువేయబడిన టెండరు పత్రికలు కలవు, అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. కావలసిన వస్తువుల వివరములు, టెండరు షరతులు ఆఫీసు పనివేళలందు తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	వివరము	టెండరు దిపాజిట్లు
1	2	3
(1)	1969—70 సంవత్సరం పంచాయతీ పంపులకు కావలసిన విడిభాగములు సప్లయిచేయుట	రు. 50/—
(2)	40 volts స్క్రూ టైపు బల్బులు సప్లయిచేయుట	రు. 50/—
(3)	1969—70 సంవత్సరం పంచాయతీ రబ్బర్ బండికి దున్నపోతు లేక ఎద్దును సప్లయిచేయుట	రు. 25/—

(సం) నిమ్మగడ్డ అప్పారావు,
కార్యనిర్వహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు (హెచ్) ఎ. పి. ఎస్.
ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాదు

నెం. EEH-2/433-1/68-CED

టెండరునోటీసు నెం. 12

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు 28—4—69 మధ్యాహ్నం 2—30 గంటల వరకు పి. డబ్ల్యు. డి; హైవేస్, రైల్వేస్, మునిసిపాలిటీలు, ఆర్. టి. సి.లో రిజిస్టరయిన కాంట్రాక్టర్లనుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హైదరాబాదు) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాదు వారిచే కోరబడుతున్నవి. అదే రోజు సాయంత్రం మూడు గంటలకు

15 వ తేదీన సమ్మెకు తెలంగాణా ఉద్యోగుల సన్నాహాలు

అయితే ప్రత్యేకరాష్ట్రం కావాలని తాము కోరడంలేదని కన్వీనర్ ప్రకటన

హైదరాబాద్‌లో పాక్షికంగా బస్సు సర్వీసు పునరుద్ధరణ

("ఆంధ్రజ్యోతి" వత్తిరి) హైదరాబాద్, ఏప్రిల్ 13—

ముల్కీ నిబంధనలను అమలుజరపాలని కోరుతూ వచ్చే 15వ తేదీన 1.5 లక్షల మంది తెలంగాణా ప్రాంత ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడానికి నిర్ణయం గైకొన్నారు.

తెలంగాణా వర్కింగ్ అసోసియేషన్స్ సంయుక్త సమితి కన్వీనర్ శ్రీ సి. రామ మనోహర్ నేడు వత్తిరంతారితో మాట్లాడుతూ తెలంగాణా ప్రజాసమితి వచ్చే 15 వ తేదీన పోరాటపరంగా జరపాలని నిర్ణయించిన తరువాతే మేము సమ్మె నిర్ణయం చేశామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణా విషయంతో తమకు పట్టు సంబంధంలేదని ఆయన అన్నారు.

తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలు తొలగించుటకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార సమితిని నియమించాలని, వివిధ కారణాల అధికుల కార్యాలయాలలో ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల నిష్పత్తిని కొనాడాలని సమ్మెలో పాల్గొనాలని ఆ యూనియన్ పిలుపునిచ్చింది.

సమ్మెలో చేరాలని హైదరాబాద్ జిల్లా గ్రామ సేవకుల సంఘం కూడా నిర్ణయించింది.

ఆదిలాబాద్ జిల్లా కార్మికుల నిర్ణయం

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బొగ్గుగని కార్మికులు, సిమెంటు, విద్యుత్ శక్తి, మోటారు, హమాలీ (ఎ.ఎస్.టి.యు.సి) యూనియన్‌లు కూడా వచ్చే 15వ తేదీన సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి.

ఆ. ఎస్. టి. యు. సి. బొగ్గుగని కార్మికుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. కనకయ్యలను విన్న అరెస్టుచేశారు.

శ్రీమతి వి. మంకమ్మ ఖండన

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సమర్థిస్తున్నట్లు తనపై వత్తిడి తీసుకువచ్చి సంతకం చేయించారని కాంగ్రెస్ శాసనసభ్యురాలు శ్రీమతి మంకమ్మ నేడు ప్రకటించారు.

వందలాది ప్రజలు తమ ఇంటిలో ప్రవేశించారని, తాను తన కూతురితో వుంటున్న

అండమాన్ వీరులు జార్జిడ్యూబ్, ఛటర్జీలకు సన్మానం

హైదరాబాద్ యువజనస్థబ్బులచే విమానాశ్రయంవద్ద

హైదరాబాద్, ఏప్రిల్ 13— ఇటీవల అండమాన్ దీవులకు బోటు పై ప్రయాణం చేసిన వీరులు శ్రీయుతులు లెఫ్టినెంట్ డ్యూక్, ఛటర్జీలకు స్థానిక విద్యార్థులు ఘనస్వాగత మిచ్చాయి

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఏర్పరచిన భారతీయ విశ్వవిద్యాలయాలలో బోధన యాత్ర జరుపుతున్న లెఫ్టినెంట్ డ్యూక్, ఛటర్జీలు స్థానిక విశ్వవిద్యాలయం విద్యార్థులు సందేశించి ఈ నెల రెండవ తేదీన ప్రసంగించవలసివుంది అయితే కల్లోల పరిస్థితి దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని రద్దుచేశారు.

ఈ వీరులు బొంబాయినుంచి బంగళూరుకు వెళుతున్న సందర్భంగా, మార్గంలో ఈ విమానాశ్రయం వద్ద ఇట్టి సంక్షిప్త సత్కారమన ఏర్పాటుచేశారు.

హైదరాబాద్ యువజనులు చూపిన ప్రేమాభిమానాలు అండమాన్ వీరులను కదలించివేశాయి.

విమానాశ్రయంలోని ప్రముఖ వ్యక్తులకు కేటాయించిన గదిలో ఏర్పాటైన సభలో శ్రీయుతులు లెఫ్టినెంట్ డ్యూక్, ఛటర్జీలు ప్రసంగిస్తూ, యువకులు సాహసకృత్యాలు చేసే శక్తిని, ఉత్సాహాన్ని అలరకుండా కాపాడాలని హితవు చెప్పారు.

తమ 34 రోజుల సాహసభరిత బోటు యాత్రను గురించి వివరిస్తూ, ఈ యాత్రను ఉపసంహరించుకోవాలని తాము పలుమారు తలంచామని, అయితే దేశ వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల చిట్టచివరకు అసియాలో ప్రప్రథమ ప్రయత్నంలో ద్వితీయమైన విజయాన్ని సాధించగలిగామని వారు తెలియజేశారు.

పెక్కు యువజన సంఘాల తరపున ఈ వీరులకు మెమెంటోలను ప్రదానం గావించారు.

కాసీపూర్ ఫ్యాక్టరీలో ప్రశాంత పరిస్థితి

తొంబైశాతం కార్మికులు తిరిగి హాజరు

కాసీపూర్, ఏప్రిల్ 13— కాసీపూర్ అయుధ కర్మాగారం విన్న ఉపయం ఫిట్టర్ తొంబైశాతం కార్మికులు హాజరుతో మామూలుగా పని చేయడం ప్రారంభించిందని ఆయుధ కర్మాగారం డైరెక్టర్ జనరల్ కార్యాలయం అధికారి ఒకరు తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం వరకు ఆ ప్రాంతంలో ఎట్టి సంఘటనలు జరుగలేదని పోలీసులు తెలియజేశారు.

మంగళవారంనాడు ఫ్యాక్టరీ ఆవరణలో కాల్పులు జరిగినందువలన మూడు రోజులు పాటు ఫ్యాక్టరీ మూతపడగా తిరిగి నిన్న ప్రారంభమైంది.

ఇది ఇలావుండగా ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ జి. నరసింహన్ బాధ్యతలను శ్రీ కె. నారాయణన్‌కు అప్పగించి పెంపు పెట్టి నగరం వదలి వెళ్ళారు.

హైదరాబాద్, ఏప్రిల్ 12— సరంగల్ నగర ప్రభుత్వ జీవనమ దగ్ధం చేయడానికి నేటి ఉదయం ప్రయత్నం జరిగింది.

జిల్లా కలెక్టర్ టెలిఫోన్‌లో యు.ఎన్.ఐ విలేకరితో మాట్లాడుతూ జీవుం బార్బాలిచ్చ్ మాత్రం దగ్ధమైనట్టు చెప్పారు.

సినో-సోవియెట్ సరిహద్దుకు వార్సా సంధి రాజ్యాల సైన్యాలు

బాన్, ఏప్రిల్ 13—

సినో—సోవియెట్ సరిహద్దులో లాంఛనప్రాయంగా వార్సాసంధి రాజ్యాల సైన్యాలను మోహరిస్తున్నట్టు పశ్చిమ జర్మనీ పత్రిక "ఫ్రాంక్ ఫర్టర్ అవగెమెనెజిటుంగ్" వెల్లడించింది.

వియన్నాలో విశ్వసనీయ వర్గాలద్వారా వార్త అందినట్టు ఆ పత్రిక వెల్లడించింది తూర్పుజర్మనీ, పోలెండ్, హంగరీ, బల్గేరియాల నుంచి ఈ దళాలను చైనా సరిహద్దుకు పంపించ తరలించినట్టు ఆ పత్రిక వెల్లడించింది.

అంతేకాక మధ్య యూరప్‌లో పెద్దఎత్తున రవాణా సైనికదళాల సంచలనం కావచ్చున్న

"ప్రధాని ప్రతిపాదనలు పరిస్థితిని ఇంకా విషమింప చేస్తాయి"

హైదరాబాద్ జెయిళ్ళలోని కాంగ్రెస్ వాదుల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 12— హైదరాబాద్ జైళ్ళలో వున్న కాంగ్రెస్ వాదులు, ఇతరులుకూడా ప్రధాని ప్రతిపాదనలు ప్రజలను రెచ్చగొట్టడానికి మాత్రమే ఉపయోగ పడతాయని, పరిస్థితి మరింత అధ్వాన్నం చేస్తాయని అన్నట్టు కాసన సభలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ జి. లక్ష్మన్న ద్వారా తెలుస్తున్నది.

రిమాండ్ ఖైదీలలో తమకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రజాసమితి ఎవరినీ వంపలేదని జైళ్ళలోని తెలంగాణా నాయకులు అన్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యేక తెలంగాణా తప్ప తమకు ఏదీ సంతృప్తి నివ్వజాలదని వారు అన్నారు.

స్వతంత్రపార్టీ అభిప్రాయం

ప్రధాని ప్రతిపాదనలపై స్వతంత్రపార్టీ జరపుతున్న అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ ప్రధాని ప్రకటన సమస్యను తిరిగి మొదటికి తెచ్చింది. ఎనిమిది కమిటీలు తెలంగాణా సమస్యను మొదటినుంచి పరిశీలించడానికి ఏర్పడ్డ ఎనిమిది పరిశోధన శాఖల వంటివని శ్రీ లక్ష్మన్న వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం క్రింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారం లేనప్పుడు, ముల్కీ నిబంధనలు సరైనవి కావని సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత సమస్యకు రాజ్యాంగ పరిష్కారం సాధిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న పురోక్ష ప్రయత్నం మాత్రమేనని శ్రీ లక్ష్మన్న అన్నారు.

జనసంఘ్

శాంతి భద్రతల పర్యవేక్షణలో విఫలం చెందిన ముఖ్యమంత్రిని తొలగించే విషయంలో ప్రధాని ప్రకటన "మిక్కిలి విరక్తిదాయకం"గా వున్నట్టు జనసంఘ్ కార్యవరణ సంఘం పేర్కొన్నది.

అఖిల భారత జనసంఘ్ వల్ల ప్రయోజనం వుండదని సంఘం వివరించింది.

ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ ప్రజాస్వామ్యత వహించవలసి వుంటుందని కార్యవరణ సంఘం హెచ్చరించింది.

"ప్రధాని ప్రతిపాదనలు పరిస్థితిని ఇంకా విషమింప చేస్తాయి"

హైదరాబాద్ జెయిళ్ళలోని కాంగ్రెస్ వాదుల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 12— హైదరాబాద్ జైళ్ళలో వున్న కాంగ్రెస్ వాదులు, ఇతరులుకూడా ప్రధాని ప్రతిపాదనలు ప్రజలను రెచ్చగొట్టడానికి మాత్రమే ఉపయోగ పడతాయని, పరిస్థితి మరింత అధ్వాన్నం చేస్తాయని అన్నట్టు కాసన సభలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ జి. లక్ష్మన్న ద్వారా తెలుస్తున్నది.

రిమాండ్ ఖైదీలలో తమకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రజాసమితి ఎవరినీ వంపలేదని జైళ్ళలోని తెలంగాణా నాయకులు అన్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యేక తెలంగాణా తప్ప తమకు ఏదీ సంతృప్తి నివ్వజాలదని వారు అన్నారు.

స్వతంత్రపార్టీ అభిప్రాయం

ప్రధాని ప్రతిపాదనలపై స్వతంత్రపార్టీ జరపుతున్న అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ ప్రధాని ప్రకటన సమస్యను తిరిగి మొదటికి తెచ్చింది. ఎనిమిది కమిటీలు తెలంగాణా సమస్యను మొదటినుంచి పరిశీలించడానికి ఏర్పడ్డ ఎనిమిది పరిశోధన శాఖల వంటివని శ్రీ లక్ష్మన్న వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం క్రింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారం లేనప్పుడు, ముల్కీ నిబంధనలు సరైనవి కావని సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత సమస్యకు రాజ్యాంగ పరిష్కారం సాధిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న పురోక్ష ప్రయత్నం మాత్రమేనని శ్రీ లక్ష్మన్న అన్నారు.

కాంగ్రెసుకు వృద్ధతరం నేతృత్వం

బెంగాల్ తిరుగుబాటు కాంగ్రెసు నాయకుని విమర్శ

కలకత్తా, ఏప్రిల్ 13— కాంగ్రెసు పార్టీలో కొనసాగుతున్న 'వృద్ధతరం నేతృత్వాన్ని' ఎత్తివేయాలని పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ విప్లవ వర్గం సమావేశంలో పలువురు వక్తలు అతితీవ్రంగా విమర్శించారు.

"ఈ పెద్దన్నయ్యలపార్టీ"లోని కొలుపాన్ని కదిగివేయవలసిందని కూడా విప్లవవాద కాంగ్రెసువర్గం తన పార్టీ కార్యకర్తలను కోరింది.

సమాజ పార్టీ నాయకుడు శ్రీ బసు భూషణ్‌ఘోష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వంగల పార్టీ స్వరూపం వేరు పూర్తిగా వక్రీకరించబడింది. ఇప్పుడు సంస్థను చూస్తే, సరకుల అక్రమ విక్రయదారులు దొంగ వ్యాపారస్థులచే నిండబడుతున్నదని దుయ్యబట్టారు.

ఈ కాంగ్రెసు వృద్ధులు తమ నిరర్థక తను పొరలదకుండా విరుచుపించుకొన్నారని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

పోయిన కాంగ్రెస్ స్వరూపాన్ని తిరిగి ఏర్పరచడానికి ఉద్యమం ప్రారంభించవలసిందని యువ కార్యకర్తలను అయన కోరారు.

తమ పార్టీ కలిసిన మధ్యంతరం ఎన్నికలలో సంతృప్తికరం ఓట్లు సంపాదించిందని ఇంకా పురోగమించే అవకాశాలున్నాయని శ్రీ ఘోష్ ఆశాభావం వెలిబుచ్చారు.

కలిసిన ఇరవై సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఓడ్లాడు, కైసిల్ ఆదాయం దాగా పెరిగిందని, తలసరి ఆదాయంమాత్రం అధికమవ్వుం దారంలేక దాదాపు పెరగలేదని అయన విమర్శించారు.

దీనికి అంతటికి కారణం వాయకత్వం పరిణతయని కాకపోవడం' సిద్ధాంత రాహిత్యం, విప్లవ కార్యక్రమాలు లేకపోవడమేనని అయన విమర్శించారు.

కాశ్మీర్ కాంగ్రెస్ నాయకులతో హోం మంత్రిశాస్త్రి చర్చలు

శ్రీనగర్, ఏప్రిల్ 13— కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ విన్న ఇక్కడ వచ్చి ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌తోను, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ సద్యుద్ ఫీర్‌ఖానీంతోను చర్చలు జరిపారు.

విభేదాలు రేకెత్తించిన ఈ ఉభయ నాయకుల మధ్య సామరస్యం నెలకొల్పడం సమంజసం. రీజినోపాటు సర్వీసుమ ప్రాచీన చారిత్రాత్మక నగరమైన తిరువిసుంచి కూడా ప్రారంభించబడడం చాలా హర్షదాయకం.

"ఏక భాషా ప్రదానమైన ఈ ప్రాంతం రేడియో వ్యాపార ప్రకటనలను విజయవంతం చేయడానికి అమోఘమైన అవకాశాలున్నాయి.

పరిశ్రమలను ప్రోత్సహించడానికి, పర్యాటక ప్రజాకర్షణలను త్వరితంగా వేకరించడానికి అలిండియా రేడియో వ్యాపార ప్రకటనలు తోడ్పడగలవని శ్రీ గుజ్రాల్ అన్నారు.

ఈ వ్యాపార ప్రసారాలను మరింత ఆకర్షణీయం చేయడానికి మనోభావాలను తెలియజేయవలసిందని కేంద్ర మంత్రి శ్రోతలను కోరారు.

అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలి

శ్రీ సి. వి. కె. రావు అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 12— తెలంగాణా సమస్యపై ప్రధాని విన్న లోకసభకు చేసిన ప్రకటనను, ఆంధ్రప్రదేశ్‌లో తగు రాజకీయ పరిస్థితులు గురించిచేసిన ప్రకటనలో గల లిక్కులను గురించి చర్చించడానికి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నేడు కోరారు.

ప్రత్యేక తెలంగాణా వాదన తెలుగు ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి పన్నినదని, ఇది దేశమంతా విస్తరిస్తే దేశ సమైక్యానికి, భద్రతకు ముప్పుపాటిల్లగలదని అయన హెచ్చరించారు.

పరంగల్లు మునిసిపాలిటీ రిస్క్విజిషన్ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 13— ప్రత్యేక తెలంగాణాను కోరే తీర్మానాన్ని చర్చించడానికి వరంగల్లు మునిసిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏప్రిల్ 16వ తేదీన రైర్యన్ శ్రీ పి ఉమారెడ్డి ఏర్పాటుచేశారు.

ఇదివరకుపంపిన కౌన్సిలర్లు ఇట్టి సమావేశాన్ని కోరుతూ జిల్లాకలెక్టర్ దాటిన ఇచ్చారు.

నిత్యావసర వస్తువుల చట్టానికి సవరణ

తొలి నేరానికి కనీసపు జైలుశిక్ష విధించాలని నిఘాశాఖ సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 13—

అత్యవసర సరకుల చట్టాన్ని రాష్ట్రంలో మరింత పటిష్ఠవంతంగా అమలుజరపే నిమిత్తం, ప్రప్రథమంగా నేరం చేసినవారికి కనీస శిక్షగా జైలు శిక్షను విధిస్తూ ఈ చట్టాన్ని సవరించాలని ఆంధ్రప్రదేశ్ నిఘా శాఖ ప్రతిపాదించింది.

పౌర సరఫరాల విభాగానికి చెందిన నిఘా శాఖ సూపరింటెండెంట్ శ్రీ జి. గురువారావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టిలో వుందని, వాస్తవంగా, ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సదస్సులో దీనిని ప్రస్తావించడం జరిగిందని వివిధ రాష్ట్రాలలో కలిగే పరిణామ ప్రాతిపదికపై ఈ విషయాన్ని పరిశీలించాలని నిర్ణయించారని తెలియచేశారు.

ప్రస్తుతం అమలులోవున్న చట్టంవల్ల, రెండవసారి చేసిన నేరానికి మాత్రమే కనీస శిక్షకింద ఒకనెలపాటు నిర్బంధంలో వుంచుతారు.

మొదటి నేరానికి కూడా జైలు నిర్బంధం, జరిమానా శిక్ష విధించాలని ఈ చట్టం నిర్దేశించినప్పటికీ, కారణాలను రికార్డు చేసిన తదుపరి, మేజిస్ట్రేట్ విచక్షణాధికారంవల్ల జరిమానా మాత్రమే విధించడానికి అవకాశం కలదు. తత్ఫలితంగా, జరిమానాద్వారా మాత్రమే దోషి తక్కువ శిక్షను అనుభవిస్తున్నట్టు అవకాశాత్మకంగా ఋజువైంది.

ఉదాహరణకు, గత మార్చి నెలలో 64 మంది వ్యక్తులపై విచారణవల్ల జరిమానా మాత్రమే విధించడం జరిగినట్టు, పైగా వీరందరిపై మొత్తంగా 62 వందల రూపాయలు మాత్రమే విధించినట్టు వెల్లడైంది.

తమిళనాడులో రేడియో వ్యాపార ప్రసారాలు

మద్రాసు కేంద్రం నుంచి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— తమిళనాడులో ఆలిండియా రేడియో వ్యాపార ప్రసారాలు ప్రారంభమైనాయి. కేంద్ర సమాచార శాఖ స్టేట్‌మంత్రి ఐ. కె. గుజ్రాల్ ప్రారంభోపన్యాసంచేస్తూ ఆ ప్రాంతంలో ఈ వ్యాపార ప్రసారాలు సత్ఫలితాలు సాధించగలవన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

అయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"తమిళనాడులో వ్యాపార వాణిజ్యాలకు మద్రాసు ప్రధాన కేంద్రం. అందువలనే దక్షిణాదిలో ఈ రేడియో సర్వీసును మద్రాసు నెలకొల్పడం సమంజసం. దీనితోపాటు సర్వీసుమ ప్రాచీన చారిత్రాత్మక నగరమైన తిరుచిరాపల్లి నుంచి కూడా ప్రారంభించబడడం చాలా హర్షదాయకం.

"ఏక భాషా ప్రధానమైన ఈ ప్రాంతం రేడియో వ్యాపార ప్రకటనలను విజయవంతం చేయడానికి అమోఘమైన అవకాశాలున్నాయి.

పరిశ్రమలను ప్రోత్సహించడానికి, పర్యాటక ప్రజాకర్షణలను త్వరితంగా వేకరించడానికి అలిండియా రేడియో వ్యాపార ప్రకటనలు తోడ్పడగలవని శ్రీ గుజ్రాల్ అన్నారు.

ఈ వ్యాపార ప్రసారాలను మరింత ఆకర్షణీయం చేయడానికి మనోభావాలను తెలియజేయవలసిందని కేంద్ర మంత్రి శ్రోతలను కోరారు.

ఢిల్లీలో రామచంద్రారెడ్డి, చౌకారావులతో ముఖ్యమంత్రి చర్చలు

ప్రధాని ప్రకటించిన నిర్ణయాల అమలులో సహకరించవలసిందిగా అభ్యర్థన

ఢిల్లీ సభకు హాజరుకాని తెలంగాణా నాయకుల సహకారాన్ని కూడా కోరగలరట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తెలంగాణా నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావులతో రెండు గంటలపాటు చర్చలు జరిపారు. తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని నిన్న ప్రకటించిన నిర్ణయాల అమలులో అయన వారి సహకారాన్ని కోరినట్టు యు. ఎన్. ఐ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఢిల్లీ సమావేశానికి ఆహ్వానించబడని తెలంగాణా కాంగ్రెసు నాయకుల సహకారాన్ని కూడా పొందడానికి ముఖ్యమంత్రి యత్నించవచ్చు.

అయితే ఈ నాయకులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న వాదనను బలపరచ నప్పటికీ, ప్రభుత్వాన్ని సమర్థించడానికి వారు అనక్తి ప్రదర్శించలేదని తెలుస్తున్నది.

ఉస్మానియా వర్సిటీలో పాల్గొన్న శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చొక్కారావులు ఆ పక్ష నిర్ణయాల పట్ల తమ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ విన్న ఒక ప్రకటన చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ నాయకులకు సన్నిహితులైన అడుగురు తెలంగాణా కాంగ్రెసు ఎం. పి. లు ఉన్నత స్థాయి సమావేశం నిర్ణయాలను విమర్శిస్తూ నేడొక సంయుక్త ప్రకటన చేశారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఏమి కార్యక్రమాలు గైకొనాలో ముఖ్యమంత్రే నిర్ణయించుకొన గలమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణా నాయకులు, ఎం.పి.లు, ఈ క్రింది పేర్కొన్న రెండు అంశాలపైన తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

1. ప్రాంతీయ సంఘానికి కనీసం స్టాండింగ్, డెవలప్‌మెంట్, బడ్జెటింగ్, సర్వీసుల విషయంలోనైనా చట్టరీత్యా అధికారమివ్వడానికి కార్యాలు గైకొనక పోవడం.

2. తెలంగాణా సమస్యపై విన్నవి ప్రాయాలుగల శ్రీ అచ్యుత రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీలను రిలీజ్ కార్యాలను ఆహ్వానించక పోవడం. ఈ నాయకులతో చర్చలు జరపడానికి వీలుగా శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటనను సోమవారం వరకు వాయిదా వేయక పోవడాన్ని కూడా వారు విమర్శిస్తున్నారు.

సహకార ఇందువల్లనే న్యూఢిల్లీ సమావేశానికి ఆహ్వానించబడని ఇతర తెలంగాణా నాయకుల సహకారాన్ని పొందాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని అనుకుంటున్నారు.

ఇక్కడవున్న తెలంగాణా నాయకులు ఢిల్లీ నిర్ణయాలపట్ల తమ అసంతృప్తి తెలియజేసినప్పటికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న ప్రకటించిన తర్వాతవల్ల రాష్ట్రంలో అలజడి సమసిపోవచ్చునని ముఖ్యమంత్రి గట్టి విశ్వాసంతో వున్నట్టు కానవస్తున్నది.

ప్రధాని ప్రకటించిన తర్వాతనుపూర్తిగా అమలు పరచడంలో తమ పూర్తి సహకారాన్ని అందజేయగలమని ముఖ్యమంత్రికి కేంద్ర వాయకత్వం హామీ విచ్చినట్టు తెలుస్తున్నది

ఉపముఖ్యమంత్రి నియామకం

ఉపముఖ్యమంత్రిని నియమించడంలో

పరిశోధనాగారాలు చేస్తున్న కృషి

శాస్త్రజ్ఞులతో కేంద్ర విద్యా మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— ఆలిండియా ప్రాంతీయ పరిశోధనాగారాలు ఇంతవరకు చేసిన పరిశోధనలు ఎంతవరకు ప్రయోజనకరమో పరిశీలించడానికి అయా పరిశోధనాగారాల శాస్త్రజ్ఞులతో కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ మి.కె.అ. వి. రావు సమావేశములు ప్రారంభించారు

డాక్టర్ రావు విద్యా మంత్రిగా పదవి స్వీకరించినప్పటినుంచి ప్రారంభించిన ఈ సమావేశములు ఇంకా రెండు మూడు నెలల వరకు కొనసాగగలవని తెలుస్తున్నది.

భారతీయ వ్యవసాయ పరిశోధనాపందిరి వ్యవహారాలను పరిశీలించే నిమిత్తం నియమించిన దర్యాప్తు సంఘం కలాపాలను కూడా జరుపుతున్న పరిశీలనలు అంతరాయం కాబోవని మంత్రి విలేకరులతో అన్నారు.

బెంగాల్‌గల దాదాపు 30 పరిశోధనాగారాలు యావివర్సిటీలు జరిపే ప్రాథమిక పరిశోధనలలో పరిధిగా సంబంధాలు చెలుబుంటున్నాయో తెలుసుకొనడమే తన లక్ష్యమని అయన వివరించారు.

ఇందులు, ఏప్రిల్ 13— ఆంధ్ర మహిళ రచయితల సదస్సు మే నెలలో ఇక్కడ జరపాలని గుడివాడ మహిళా సంఘం నిర్ణయించింది.

తూర్పు పాకిస్తాన్ ఉత్తర ప్రాంతానికి టాంకుల తరలింపు

కరాచీ, ఏప్రిల్ 12— తూర్పు పాకిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతంలోకి పాకిస్తాన్ సైనిక బలగం సైన్యాలో తయారైన టాంకులను కేంద్రీకరించినట్టు నేడిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

రంగపూర్ ప్రాంతంలో టాంకుల కేంద్రీకరణ జరిగింది.

గత నెలలో ప్రభుత్వాన్ని సైన్యం స్వాధీనం చేసుకొనడానికి ముందు ప్రభుత్వ వ్యతిరేకంగా దౌర్జన్య చర్యలకు దిగిన ప్రజలను భయపెట్టడానికి టాంకులను తీసుకొని వచ్చినట్టు తెలుస్తున్నది.

బర్మను పాకిస్తాన్ నుంచి తూర్పు పాకిస్తాన్‌కు పెద్దఎత్తున సేనలను, ఆయుధాలను తరలిస్తున్నట్టు వచ్చిన వార్తలు ఈ టాంకుల రాకతో ధ్రువపడినవి.

ఇండియాపై భద్రతా సంఘానికి పాకిస్తాన్ ఫిర్యాదు

న్యూయార్క్, ఏప్రిల్ 12— భద్రత వ్యతిరేక కార్యకలాపాల నిరోధక భద్రతా మండలి జమ్ము కాశ్మీర్‌లో అమలు చేయడానికి సంకల్పించిన ఇండియా చర్యకు, రాష్ట్రంలో ప్రస్తుతం అక్రమించబడివున్న కాందిశీకులకు ఆ భూములపై స్వంత హక్కులను ఇవ్వ జమ్ము కాశ్మీర్ ప్రభుత్వ పథకానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి సహమ్మద్ యూనస్ ఈ రెండు అంశాలను గురించి భద్రతా సంఘం అధ్యక్షునికి సంపిన ఒక లేఖలో ఫిర్యాదు చేశారు. దానిని పంచి పెట్టాలని అయన అడిగారు. అయితే చర్య గైకోవాలని సూచించలేదు.

చెక్‌కు అధనంగా రష్యన్ సేనలు

ప్రాగ్, ఏప్రిల్ 12— చెకోస్లావాకియాకు ఈ నెలలో అదనంగా సోవియట్ సేనలు, సాంకేతిక పరికరాలు రానున్నట్టు ప్రాగ్ రేడియో నేడు ప్రకటించింది.

అదనపు బలాలు రైళ్ళలో రాగలవని ఆ ప్రకటనలో వివరించాడు.

జోర్డాన్ లోయలో సంఘర్షణ

ఎనిమిది మంది ఇజ్రాయెల్ సైనికుల మృతి

అమ్మాన్, ఏప్రిల్ 12— ఉత్తర జోర్డాన్ లోయలో నేడు ఇజ్రాయెల్, జోర్డాన్ సేనల మధ్య కాల్పులు జరిగినట్టు, ఈ సంఘర్షణలో ఎనిమిది మంది మరణించినట్టు సైనిక ప్రతినిధి ప్రకటించారు.

జోర్డాన్‌కు ఎట్టి నష్టాలు సంభవించలేదని అయన చెప్పారు.

భారత కాలమాన ప్రకారం నేటి ఉదయం 9—15 గంటలకు అల్‌మదీషియా ప్రాంతంలో జోర్డాన్ సేనలపై ఇజ్రాయెల్ మరతుపాటుతేసు. టాంకులతో సహ కాల్పులు జరిపినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

జోర్డాన్ సైనికులు ఎదురు కాల్పులు జరిపారని, ఈ కాల్పులు నేటి మధ్యాహ్నం 12—15 గంటలవరకు జరిగినవని అయన చెప్పారు.

బనస్కాంత ఉపఎన్నిక

శ్రీ ఎస్. కె. పాటిల్‌తో ఇద్దరు ప్రత్యర్థుల పోటీ

అహమ్మదాబాద్, ఏప్రిల్ 12— బనస్కాంత నియోజక వర్గంనుంచి మే 20వ తేదీన జరగనున్న లోకసభ ఉప ఎన్నికలో మాజీ రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు, మరి ఇద్దరికి మధ్య పోటీ జరగనున్నది.

అయన ఇద్దరు ప్రత్యర్థులలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ మహుభాయి అమరేలియా. రిటయిన క్రిందటి జనరల్ ఎన్నికలలో ఈ స్థానాన్ని గెలుచుకున్నారు. కాని ఈయన ఎన్నికను సుప్రీంకోర్టురద్దుచేసింది.

రెండవ ప్రత్యర్థి శ్రీ హయత్‌సిన్ ఘోరీ సయిన వామపక్షాల సహకారంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

తొమ్మండుగురు అభ్యర్థులు తమ నామినేషన్ లను ఉపసంహరించుకొన్నారు. మరొక ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను పరిశీలనలో తిరస్కరించారు.

మద్య నిషేధం వల్ల నైతిక పరిణామాలు

అఖిల భారత కార్యకర్తల సభకు సందేశమిస్తూ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ వివరణ

బరేలీ, ఏప్రిల్ 12—

మద్యనిషేధం అమలును వాయిదా వేయాలనే వారు కాత్కాలికమైన ఆర్థిక లాభాలనేకాక మద్యనిషేధంవల్ల రాగల నైతిక పరిణామాలను గురించి కూడా ఆలోచించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అన్నారు

అఖిలభారత మద్య నిషేధ కార్యకర్తల అయిదవ మహాసభకు ఒక సందేశమిస్తూ దురదృష్టవశాత్తు గాంధీజీ బోధనలను పెక్కుమంది మరచిపోతున్నారని, అట్టి వారే మద్యనిషేధం వాయిదా వేయాలని అంటున్నారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మద్యపానం శరీర ఆరోగ్యానికి మంచిది కాకపోవడం అలావుంచి ఇండియావంటి పేద దేశంలో

పెరవలి సమితి గ్రామాలలో మూడు పంటల కార్యక్రమం

1969-70 సంవత్సరంలో 400 ఎకరాలలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వరిలేది) ఏలూరు, ఏప్రిల్ 13—

పెరవలి పంచాయతీ సమితికి చెందిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశం పాలంగి వద్ద మొన్న జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. ఈ సమితిలోని సూర్యారావుపాలెం, దువ్వ, పట్లలపేట వరం గ్రామాలలో వాడుగు వందల ఎకరాల ప్రదేశాలకు మూడు పంటల కార్యక్రమాన్ని 1969-70 సంవత్సరంలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. దువ్వ, తేలరి గ్రామాలలో క్రిమిసంహారక మందులు ఉచితంగా కార్యక్రమాన్ని సమీక్షించారు.

రైతులకు తక్షణమే లభ్యమయ్యే విధంగా అమోనియా సల్ఫేట్, పొటాష్, ఫాస్ఫరస్ ఎరువులు, బ్లీచింగ్ కంపెనీ, క్రిమిసంహారక మందులు సందువ్వలోని బహుళార్థసాధక సహకార సంఘం, ఇండవల్లి వద్దగల కొపరేటివ్ సొసైటీలోను విక్రయించడం జరిగింది.

ఎం. టి. యు. 10, ఎస్. ఎల్. ఓ 13 మొదలైన జిఓ వంగడాలను ప్రవేశపెట్టి తణుకు, తేలరి గ్రామాలలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రాబోయే కాలంలో ప్రవేశపెట్టాలి. 1968-69 సంవత్సరంలో అధిక రాబడి వంగడాల వినియోగ కార్యక్రమంక్రింద "హంస", "ఎద్మ" రకాలను ఈ సమితిలోని అరవై ఎకరాలలో ప్రవేశపెట్టారు.

ఇరిగేషన్ కాలువలకు మరమ్మత్తులు, విద్యుత్ పాయింట్ల విద్యుదీకరణకై పలువురు రైతులు అభ్యర్థించారు.

తొలుత పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. మృత్యుంజయరావు కలెక్టరు తదితరుల స్వాగతం పలికారు.

పాలంగి సర్పంచ్ శ్రీ నెక్కంటి వెంకట్రామయ్య వందన సమర్పణం చేశారు.

పాలకొల్లు చక్కెర ఫ్యాక్టరీ రోడ్ల మరమ్మతులు : కలెక్టర్ వివరణ

ఏలూరు, ఏప్రిల్ 13 — పాలకొల్లు పంచదార ఫ్యాక్టరికి చెరకు సరఫరా చేసే రైతులు ఉన్నారు. 1.50 వంతెన ఫ్యాక్టరికిపోయే రోడ్ల మరమ్మతు, బలహీనమై వున్న వంతెనల పునరుద్ధరణ కమిటీలు చెల్లించవలసిన అందికరించారని దీనిపై కలెక్టరు అధ్యక్షతన జరిగిన సమావేశమై సమీక్షించారు. రోడ్ల మరమ్మత్తు పనులకు మిగతా జిల్లా పనులకు విధి నుంచి అంతే మొత్తం కేటాయించి పనులు చేయగలరని పి. వి. కె. రామబ్రహ్మం ముఖ్య అతిథి పరిపాలనం చేశారు.

కళాశాల భవన నిర్మాణార్థం పిసినటి చంద్రకళ నృత్య ప్రదర్శన

ఏలూరు, ఏప్రిల్ 13—స్థానిక పర్. పి. ఆర్. ఆర్. కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి. వెంకటనారాయణ కళాశాల భవన నిర్మాణ నిధుల నిమిత్తం పిసినటి చంద్రకళ నృత్య ప్రదర్శన ఇవ్వడానికి అంగీకరించారని, విద్యార్థిమానులు, కళాభిమానుల సహకారం ఈ విషయంలో అవసరమని తెలియజేశారు.

రైలు బండ్ల వేళలలో మార్పు

("ఆంధ్రజ్యోతి" వరిలేది)

ఏలూరు, ఏప్రిల్ 13— ఏలూరు జిల్లా రైల్వే వినియోగదారుల సంఘం ఇటీవల ఇక్కడ శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన సమావేశమై మద్రాసు - హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ రైలు రాకపోకల వేళలలో మార్పు రావడానికి వెళ్ళే ప్రయాణికులకు చాలా అసౌకర్యంగా వున్నదని విచారం వ్యక్తపరిచారు.

గూడూరులో రేణిగుంటకు ప్యాసింజరుకు అనుకూలంగా వుండేటట్టు మార్పు చేసి వున్నట్లయితే బాగుండేదని సంఘం అభిప్రాయపడింది. రాజధానికి వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం రేణిగుంటకు ప్యాసింజరుకు ఒక గంట ముందుగా గూడూరు చేరేటట్టు వేళలను మార్చవలసినదిగా మనవిచేశారు.

17 నుంచి ఎక్స్ ప్రెస్ ను డీజిల్ రైలుగా మార్చాలని కూడా రైల్వే వినియోగదారుల సంఘం కోరింది.

కాకినాడలో విద్యార్థుల హాస్టల్ వార్షికోత్సవం

కాకినాడ, ఏప్రిల్ 13 — జాతీయ కళాశాల నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థుల హాస్టల్ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ రామకొండయ్య అధ్యక్షతన జరిగింది.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్యను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.

శ్రీ సుబ్బయ్య ప్రసంగిస్తూ, పశ్చాత్పర్వత ప్రజలకు విడువని కృషి—ఈ రెండూ ఏ వ్యక్తికైనా ఉన్నత స్థానానికి తీసుకుపోతాయని, తమను గురించి తాము తక్కువ అంచనా వేసుకోనవసరం లేదని అన్నారు.

ఇంగ్లండ్ అస్పృశ్యతను ఇంకా పాటిస్తూనే వున్నారని, అంటరానితనాన్ని రూపుమాపి, కులరహిత సమాజ నిర్మాణ కార్యక్రమాలను స్వీకరించవలసినదిగా విద్యార్థులను కోరారు.

విద్యార్థుల కోర్కెలను గురించి ప్రస్తావిస్తూ, హరిజనోద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 3.5 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, 328 హాస్టళ్ళను నిర్వహిస్తున్నదని, విద్యార్థి ఒక్కంటికి అయిదు రూపాయలు పెంచితే ప్రభుత్వం మరి 40 లక్షల రూపాయల వ్యయం భరించవలసి వుంటుందని శ్రీ సుబ్బయ్య వివరించారు.

తొలుత హాస్టల్ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ స్వాగతం పలికి వార్షిక నివేదిక సమర్పించారు.

హాస్టలుకు భవనం నిర్మించాలని, హాస్టలు గ్రాంటును విద్యార్థికి నెలకు 30 నుంచి 40 రూపాయల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ యుతులు ఎస్. సత్యనారాయణ, వి. నారాయణమూర్తి, ఎన్. హనుమంతరావు, డి. వసంతరావు, లక్ష్మీజీ మాట్లాడారు.

హాస్టల్ వార్డన్ శ్రీ జహూరుల్లా వందన సమర్పణం చేశారు.

మంగళపేటలో కుటుంబ నియంత్రణ శిబిరం

ఏలూరు నగరం, ఏప్రిల్ 13— ఏలూరు నగరం బాకుకు చెందిన మంగళపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇటీవల కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు.

గిరిజన ప్రాంతమయినప్పటికి 30 వేసెక్టమీ ఆపరేషన్లను చేశారు. కుటుంబ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం చేశారు.

అమెరికా గ్రామ జీవితంపై రోటరీ క్లబ్బులో ప్రసంగం

ఏలూరు, ఏప్రిల్ 13—డాక్టర్ వి. వి. గోపాలకృష్ణ అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగిన రోటరీ క్లబ్బు సమావేశంలో, అమెరికాలో కొన్ని నెలలపాటు పనిచేసి వచ్చిన కార్యదర్శి బి. సత్యం శ్రీ వి. సూర్యనారాయణమూర్తి "అమెరికాలో గ్రామజీవితం" గురించి ప్రసంగించారు.

తొలుత కళ్ళు కార్యదర్శి శ్రీ కె. శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు. శ్రీ వి. కె. రామబ్రహ్మం ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

కళాశాల భవన నిర్మాణార్థం పిసినటి చంద్రకళ నృత్య ప్రదర్శన

ఏలూరు, ఏప్రిల్ 13—స్థానిక పర్. పి. ఆర్. ఆర్. కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి. వెంకటనారాయణ కళాశాల భవన నిర్మాణ నిధుల నిమిత్తం పిసినటి చంద్రకళ నృత్య ప్రదర్శన ఇవ్వడానికి అంగీకరించారని, విద్యార్థిమానులు, కళాభిమానుల సహకారం ఈ విషయంలో అవసరమని తెలియజేశారు.

ఒంగోలు కళాశాల అధ్యాపకుల సమ్మె

పాలకవర్గం కార్యదర్శి వివరణ

ఒంగోలు, ఏప్రిల్ 13— స్థానిక సి.ఎస్.ఆర్. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంటు డాక్టరు గంజాం రామచంద్రయ్య విడుదల చేస్తూ ఈ కింది విధంగా తెలియజేశారు.

ఒంగోలు కాలేజీ అధ్యాపకులకు గత అయిదుసంవత్సరాల కాలానికి ఇవ్వవలసిన జీతంలో రెండు నెలలకు మాత్రమే విద్య ఉండగా, దు 62 వేల ప్రభుత్వ గ్రాంట్లు 1967-68 బాకీ సుమారు రూ 30 వేలు, 1968-69 బాకీ సుమారు రు 70 వేలు మొత్తం లక్ష రూపాయలు రాక నిలచి ఉన్నది.

అయినప్పటికి మార్చి 31 వ తేదీతో అంతమైన రెండు సంవత్సరాలలో 24 నెలల జీతాలు, యు జి సి. స్కేళ్ళు అమలు తేడాలు పూర్తిగా ఒప్పుకుని మార్చి నెలలో అనగా నెల జీతం యు.జి.సి. స్కేళ్ళ తేడా (సుమారు నెలజీతంతో సరయిన మొత్తం) ఒప్పుకుని చేయబడివుండగా ఏప్రిల్ ఒకటవ తేదీన "ధరణా" నిరశనవ్రతం చేసి నోటీసును అధ్యాపకులు జారీ చేశారు.

ఏప్రిల్ నాలుగవ తేదీన పాలకవర్గం వారు నోటీసులో చేర్చబడిన ఉపాధ్యాయులందరిని సమావేశపర్చి, ప్రభుత్వం గ్రాంట్లు ఒప్పుకోలేని అలస్యానికి పాలకవర్గంవారు వివరణ చేయకలిగినది కాదని, త్వరలోనే గ్రాంటు ఒప్పుకోరాదు, పర్యవసానాలు వినియోగించి రెండు నెలల జీతాలను ఒప్పుకుని చేయడానికి ప్రయత్నం చేసెదమని తెలిపారు.

ఆ రోజు సాయంత్రం ఉపాధ్యాయులు మరల అందరు చేర్చబడిన మరొక నోటీసు ఇస్తూ, వారు తెలిపిన తేదీలో గా, వారి కోర్కెలను తీర్చనిచో విధాదాడు "ధరణ, నిరశనదీక్ష" నిరమించమని తెలిపారు. పాలకవర్గం వారు తమ శక్తి కొలది ప్రయత్నించగలమని ప్రిన్సిపాల్ ద్వారా తెలియపరిచారు.

అయినప్పటికి, ఉపాధ్యాయులు ఒక రోజు "ధరణ, నిరశనదీక్ష" చేయడం ఎంత మాత్రం తమ వృత్తి గౌరవాలకు విరుద్ధమనుకొని, ఉదయంకాని కాదని పాలకవర్గం వారు భావిస్తున్నారు.

"గత సంవత్సరాలలో పాలకవర్గం వారు కళాశాల అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టడమే గాక, కాలేజీ రికరింగ్ వ్యయం కొరకు సుమారు అర లక్ష ఇప్పటికే ఖర్చుచేసి వున్నారు.

"ప్రభుత్వం గ్రాంట్లు చెల్కు ప్రకారం సకాలంలో రానందుకాలం, అధ్యాపకులు అసంతృప్త కళాశాల పాలకవర్గంపై కట్టి ప్రత్యక్ష చర్యలకు దిగడం ఎంత మాత్రం న్యాయమయ్యేదం కాదని సహృదయులు గ్రహించగలరని మా విశ్వాసం."

నిజాంబాబాదు ప్రదర్శనశాలలో ఆరోగ్యశాల

నిజామాబాద్, ఏప్రిల్ 13— జిల్లా కలెక్టరు కొర్కెనిమనరించి ఆరోగ్య శాఖవారు నిజామాబాద్ ప్రదర్శనశాలలో వైద్య పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మొత్తం 3.739 మందిని పరీక్ష చేశారు. వీరిలో 1694 మంది స్త్రీలు, 2045 మంది పిల్లలు.

జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు వెంకటరావు పర్యవేక్షణలో డాక్టర్ వాగలూపణం, డాక్టర్ ఎం. ఎం. పండిట్, డాక్టర్ ఎ. ఎస్. కృష్ణమూర్తి, డాక్టర్ మనోరమ ఆస్థాన ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించారు.

కాకినాడ పాలపరిశ్రమ కేంద్రం ఉద్యోగుల కార్యవర్గం

కాకినాడ, ఏప్రిల్ 13— ఇక్కడ ప్రభుత్వ పాల పరిశ్రమ కేంద్రం కార్మికుల సంఘం ఇటీవల సమావేశమై శ్రీ డి. వి. ప్రసాదరావును అధ్యక్షులుగాను, న్యాయవాది శ్రీ టి. రామచంద్రను ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మునిసిపల్ కౌన్సిలరు శ్రీ డి. వి. ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

శ్రీ టి. వి. ఎస్. ఆర్. మూర్తి నివేదన కార్యదర్శిగాను, శ్రీ ఓ. అప్పారావును సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఎ. సత్యనారాయణను కోశాధికారిగాను, శ్రీ యుతులు టి సూర్యారావు, కె. అన్నన్న, కె. గురువులు, వి కృష్ణ జి. ఆంజనేయులు, వి. గాంధి, శ్రీమతి జి. సూర్యకాంతమ్మ కార్యనిర్వాహక సంఘం సభ్యులుగాను ఎన్నికైనారు.

కాకినాడ ఎలయన్స్ క్లబ్బుకు నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు, ఏప్రిల్ 13— మొన్న ఇక్కడి లయన్స్ క్లబ్బువారు నూతనసంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు :

అధ్యక్షులు : శ్రీ నరహరిశెట్టి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు పి. వి. కృష్ణయ్య, గురజాడ శ్రీరామారావు కోయ సుబ్బారావు. సెక్రటరీ : శ్రీ ఎ. అమరేశ్వరరావు. జాయింట్ సెక్రటరీ : శ్రీ వి. కృష్ణజీరావు. ట్రెజరర్ : శ్రీ డి. దాలినాయుడు. ట్రస్టీలు శ్రీ కళ్ళి రాజారావు, మరి అడుగుల డైరెక్టర్లను కూడా ఎన్నుకొన్నారు.

తిరుపతిలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె. భూషణరావు, సభాధ్యక్షులు శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్, చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంటలను చిత్రంలో చూడవచ్చు

పల్లెలు:బస్తీలు

తెనాలి : "ధన్యమకరణ పత్రాలు" శ్రీ పేరేళ్ళ వేణుమాధవకు ఇక్కడి శ్రీ దాసరి కన్యకాపరమేశ్వరి దేవస్థానం మీటింగ్ హాలులో మొన్న సన్మానం జరిగినది. పట్టకు శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లుగుప్త అధ్యక్షత వహించారు. పురోహితుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గొల్లపూడి బుచ్చిమోక్షేశ్వరరావు సన్మాన పత్రం అర్పిస్తూ శ్రీ వేణుమాధవకు. 116వ నెంబరు, షాల్ బహూకరించారు. సన్మానితులు తమకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన కృతజ్ఞతలను తెలిపి, ధన్యవాదములను ప్రదర్శించారు.

చీరకలూరిపేట : పి యో జ న వర్గం స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బారిన లక్ష్మీకాంతయ్య ఆకస్మాత్తుగా గుండె ఆగి గత వెల 26 వ తేదీన మరణించారు. వియోగవర్గ స్వతంత్రపార్టీ కార్యవర్గం అయిన తమకుంటాడానికి గాత సంతాపాన్ని వ్యక్తం చేసింది.

రణసలం : మొన్నటిలా పరిషత్తు చైర్మన్ శ్రీ గొర్ల శ్రీరాములనాయుడు రణస్థలం బాలికల పైడిభీమవరం, పరిగాం, మరువాడ, కొండమామగాం, బుడిమూరు, లాసేటిపాలెం గ్రామాలలో 142 హరిజన కుటుంబాల వారికి రు. 14,200 లు పంచారు.

గరుడభద్ర : పిలాపా పబ్. కాలూకా గ్రామోద్యోగుల సంఘం శ్రీ ఎన్. గోవిందమూర్తి పట్నాయక్ అధ్యక్షతన మొన్న సమావేశమైనది. సహాయ నిరాకరణలో అధిదరు గ్రామోద్యోగులు, గ్రామవాలంటర్లు పాల్గొంటున్నారు. శ్రీ ఎన్. జి మూర్తి పట్నాయక్, శ్రీ బోలాకి నారాయణ, శ్రీ పి. శ్రీకాకుళం ప్రసంగించారు.

శ్రీకాకుళం : కొండిమిట్ట నగిరిపిలిలో ముగిసిపోతి అప్పారి ప్రయిమరీ పాఠశాల టీచరు కొమ్మేశ్వరరావు అధ్యక్షతన "సాహిత్య శిరోమణి" శ్రీ గారి పెద్దిరామ మల్లికార్జున ప్రధానోపన్యాసకులుగా ఉత్కృష్ట ఆయుర్వేదోత్సవం మొన్న జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ. వెంకట మల్లయ్య ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

తరిగొప్పుల : గన్నవరం సమితి తేలప్రోలు పంచాయతీకి చెందిన అప్పిరికాల పిన్నుల సమాజ్ము నూరుపాళ్ళు పూర్తియయి పర్వంచ్ శ్రీ గుంటక పుల్లారెడ్డి తెలిపారు. ఈ పంచాయితీలో ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ ఎస్. పాండురంగప్పా పంచాయతీ పిల్లలు సహకారంలో ఈ సమాజ్ము జరిగాయని ఆయన పేర్కొన్నారు.

మొవ్వ : ఇటీవల కృష్ణా జిల్లా టీచర్సు గిల్డుకు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ వి. ప్రభాకరరావును ఇక్కడి పరిషత్తు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పాటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఆ పాఠశాల పాధ్యాయ సంఘంవారు సూతన వస్త్రాలతో సన్మానించారు. పట్టలో పర్యశ్రీ రెండుచింతల నాదారియ్య, డి. నారాయణరావు, తాతిపేని రామదాసు, తాతిపేని భాస్కరరావు, తాతిపేని అంకిపేడు, మందవ నారాయణరావు, కొడాలి వెంకటేశ్వర్లు, దోపూడి గోపాలకృష్ణ ప్రసంగించారు.

బద్వేలు : కడప జిల్లా దిగువ జాతుల సంఘం వైస్ ప్రెసిడెంటు శ్రీ ఆర్. గోపాల్ అధ్యక్షతన ఇటీవల ఇక్కడి కొండమంత్రి శ్రీ జగజీవన్ రామ్ 62వ జన్మదినోత్సవం జరిగినది.

నందివెలుగు : కొనాలి జాలూకా నందివెలుగు పంచాయతీకి 1968-69 అప్పు రకాలైన సమ్ములు, పీజులు మొదలగునవి పనులు అయినట్లుగా ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ పి. వి. రామయ్య తెలియజేశారు.

చీరకలూరిపేట : నాదెండ బాక్ ఎంప్లాయీస్ కొపరేటివ్ క్రెడిట్ సొసైటీకి ఏడుగురు డైరెక్టర్ ఎన్నిక జరిగినది. సర్వశ్రీ పి. ప్రకాశరావు, కె. పి. వీరారెడ్డి, ఎస్. కోటేశ్వరరావు, ఆర్. కృష్ణమూర్తి, కె. అనందరావు, టి. పురుషోత్తం, ఎం. అదినారాయణ గెలుపొందారు.

వాకాడు : పంచాయతీ సర్పంచ్ 'పద్మశ్రీ' ఎస్. బాలకృష్ణారెడ్డి సహకారంతో పంచాయతీపన్నులు 1968-69కి పూర్తిగా మాటికి నూరుపాళ్ళు వసూలు చేశారు.

చేవేండ్ర : అప్పర్ ప్రాథమిక స్కూలు వార్షికోత్సవం మొన్న శ్రీ పిన్నెంటి పమిరెడ్డేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కొటిమార్యప్రకాశరావు, శ్రీ ఈమని వీరరాఘవరావు, డి.డి.ఓ. శ్రీ ఎస్. దశరథరామయ్య, కె. శ్రీ పాంచిరెడ్డి, శ్రీ పి. ఎస్. ప్రసాదరావు ఉపన్యసించారు, శ్రీ టి. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. అనంతరం కళాశాల విద్యార్థుల ప్రదర్శన ఏర్పాటుచేశారు.

నరసాపురం : కాలూకా గ్రేయింగ్ పర్చేజింగ్ అసిస్టెంటు శ్రీ మహమ్మదీమియా పటేల్ ఇక్కడి సందర్శనకు వచ్చి అయిన సందర్భంగా పీడోక్టు, అయన స్థానానికి వచ్చిన శ్రీ అకుల సత్య అప్పారావుకు స్వాగతంచెప్పుతూ నరసాపురం, మొగల్తూరు మిల్స్, రైస్ మర్చంట్సు అసోసియేషన్ వారుస్థానిక పైలర్ పేట ముసిపిపల్ అప్పర్ ప్రయిమరీ స్కూలులో మొన్న సభను ఏర్పాటుచేశారు. సభకు మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు, శ్రీ కోటిపల్లి గోపాలకృష్ణారావు, శ్రీ బోలిశెట్టి నిత్యానారాయణ ప్రసంగించారు.

నరదయ్యపాలెం : ఇటీవల స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 10, 11 వ తరగతుల విద్యార్థుల కోడోక్టు పరీక్ష జరిగినది. వాగిలపూడి ఉన్నత పాఠశాల ప్రధాని శ్రీ పి. ఎస్. పద్మనాభం అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధాని శ్రీ ఎం. అప్పారావు స్వాగతం పలికారు. తొమ్మిదవ తరగతి తరువున కుమారి ఉమాపార్వతి విద్యార్థుల సంక్షేమమిచ్చారు. పదవ తరగతి తరువున కుమారి భారతి, 11 వ తరగతి తరువున కుమారి విజయ కృతజ్ఞతలను తెలిపారు. నిత్యపేట ఎస్. డి. ఐ. శ్రీ వి. ప్రేమయ్య హెడ్ కుక్కు చెప్పారు. పర్వశ్రీ టి. రామకృష్ణారెడ్డి, డి. రాంగోపాలరావు, డి. మునికృష్ణమనాయుడు, వి. మోహన రామిరెడ్డి, వి. నరసింహులుశెట్టి, జి. రామచంద్రరావు, ఎ. మునిరత్నం నాయుడు కె. జనార్దనం, లక్ష్మయ్య, జార్జి తదితరులు విద్యార్థులను అభినందించారు.

"అరెస్టు చేసినవారిని విడుదల చేయాలి"

నరసంపేట వాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసంపేట, ఏప్రిల్ 13— ప్రత్యేక తెలంగాణా ఆందోళన, సందర్భంగా ఇంత వరకు ప్రభుత్వం గైకొన్న చర్యలు కార్యరూపం దాల్చవలసిన, తెలంగాణా ప్రజాభీష్టంలో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిలుతున్నదని. శాంతియుతంగా విద్యార్థులు నిరాహారదీక్షలు జరుపుతున్నారని, అయినా ప్రభుత్వంవారు విద్యార్థుల శిబిరాలను తీసివేయడం, వారిని, ఇంకా తెలంగాణా వాయకులను అరెస్టు చేయడం చూస్తే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వం పీఠి. ప్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన దానికంటే మిన్నగా వున్నదని భావించవలసి వస్తున్నదని నరసంపేట పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ గిరటా ప్రకాశరెడ్డి, జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ ఎన్. నారాయణరావు కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

తెలంగాణా ఉద్యమం సందర్భంగా ప్రభుత్వం అరెస్టుచేసిన విద్యార్థులను, నాయకులను, ప్రజలను బేషరతుగా విడుదల చేయవలెనని. తెలంగాణా ప్రజల న్యాయమైన కొర్కెలను శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సూచించిన మేరకు పరిశీలించవలెనని వీరు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

బాలికల నిరాహారదీక్షలు

నరసంపేటలో ప్రత్యేకతెలంగాణా రాష్ట్ర అవతరణకై బాలికలు కూడా ఏడవ తేదీ నుంచి రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు.

నరసంపేట జూనియర్ విద్యార్థులు ఇక్కడి మొన్న సమావేశమై ప్రస్తుతం జరగుతున్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తూ 15 వ తేదీన నరసంపేటలో కూడా ప్రత్యేక తెలంగాణా పదమును జరుపవలసిన ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడే వరకు ఎట్టి త్యాగానైనా సిద్ధంగా వున్నామని వారు ప్రమాణం చేశారు.

144 వ సెక్షన్

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా నరసంపేటలో తొమ్మిది నుంచి 14 వ తేదీ వరకు 144 వ సెక్షన్ విధించారు.

ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

పెదవడ్లపూడిలో చెరకుతోట దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 13— గుంటూరు జిల్లా పెదవడ్లపూడిలో మొన్నరాత్రి సుమారు 15 ఎకరాల చెరకుతోట దగ్ధమైపోయింది.

పెమగిరి పోలీసు సంబంధించి విద్యుత్ శక్తిపోకి ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

బాగా తుపరిలు పడుతున్న చేలలో మంటలు వ్యాపించాయి.

సుమారు అరలక్ష విలువచేసే పైరు పట్టమైనట్టు అనధికార అంచనాలద్వారా తెలుస్తున్నది.

ఆకాశవాణి

మంగళవారం ఏప్రిల్ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని. 6.40 అంగ్లములో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 భోజనపాటలు. 7.00 తెలుగులో వార్తలు. 7.45 సంగీత కిటికి (జాంపర్లకు) 8.15 అంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 పనిపాటలు. 1.30 అంగ్లములో వార్తలు. 1.45 పనిదినంటలు 1.50 తెలుగులో వార్తలు. 2.00 వాతావరణసూచన. సా॥ 6.55 స్థానిక ప్రకటనలు. 6.00 అంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.10 పురాణ కాలక్షేపం. 6.30 కల్పలత. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పంటసీమలు. 7.45 రేడియో వార్తావాహిని. 8.15 ఢిల్లీ నుంచి రిలే. 8.20 గానసుధ 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 లలిత సంగీతం. 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం. భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు. 7.15 విజయవాణి. 7.45 పంక్తిరసం. 7.55 సూక్తిముక్తావళి. 8.00 హిందీలో వార్తలు. 8.15 అంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 పనిపాటలు. 1.30 అంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.55 ప్రసార విశేషాలు. 6.00 అంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పద్యపఠనం. 7.30 లలితసంగీతం. 7.45 వార్తావాహిని. 8.05 మీదుకోసిన పాటలు. 8.45 గానసుధ 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 వరకట్నం సంక్షిప్త శబ్ద చిత్రం. 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం. 6.40 అంగ్లములో వార్తలు 6.45 సుగంధసంగీత 7.00 వయోలిన్ మ॥ 2.00 జాతీయ సంగీత. 2.30 స్త్రీల కార్యక్రమం. 3.00 ప్రవచనం 3.15 రేడియో న్యూస్‌రీల్ 9.00 చిత్రపటాలు 9.15 ఉర్దూలో వార్తలు. 10.00 టామ్‌రాప్ 10.30 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళగానం. 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 అంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం. 8.45 గీతమంజరి 10.30 వామాన్జై. 10.55 అంగ్లంలో వార్తలు. మ॥ 1.00 స్త్రీలకు (తమిళం) 1.30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి. సా॥ 6.30 కార్మికులకార్యక్రమం. 6.00 జీరామవందనం. 6.30 వాద్యసంగీతం. 6.40 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 8.00 పుస్తకపమీక్ష. 8.15 దివాకీదీపం వాటిక. 8.45 వాద్య సంగీతం 9.00 అంగ్లంలో వార్తలు. 11.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

214.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.55 వందేమాతరం. మంగళగానం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి టి. కామన్ ఫ్రాయిత్తు. 8.15 అంగ్లంలో వార్తలు. మ॥ 1.30 అంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 అంగ్లంలో వార్తలు. 6.05 మద్రాసు ఎ వలె. 6.30 జాతీయ ఆర్థికాభివృద్ధి ప్రసంగం 7.00 తెలుగులో వార్తలు 7.15 ఎమ్. ఎస్. శ్రీనివాస్ 7.45 చిత్రగానం. 8.15 రేడియో న్యూస్‌రీల్ 8.25 ఇతర ప్రాంత సంగీతం 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 అంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

రాజోలులో కాలేజీ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, ఏప్రిల్ 13— "రాజకీయ వివాదాలలో చిక్కుకొని చదువులకు స్వస్తి చెబుతూ కాలేజీలు మూసివేయవలసిన దుస్థితి సృష్టించి, తమకుతాముగా విద్యా సంస్థలను బహిష్కరిస్తూ దౌర్జన్యకాండకు పూనుకొనే నేటి విద్యార్థులారా? ప్రగతి పథంలో నే పయనిస్తున్నారా? అని అనిపిస్తున్నది. అంటూ స్థానిక ప్రభుత్వ అర్ట్స్, సైన్సు కాలేజీ వార్షికోత్సవానికి అధ్యక్షత వ

భీమడోలు వద్ద పాలను చలువచేసే కేంద్రం

భవన నిర్మాణానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ రామజోగయ్యచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" పత్రికకు) ఏలూరు, ఏప్రిల్ 1—3

ఇక్కడకు సమీపానగల భీమడోలు వద్ద, జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మొన్న జరిగిన సభలో నాలుగు వేల లీటర్ల పాలను చలువచేసే కార్యక్రమం నిమిత్తం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సిహెచ్. వి. హెచ్. రామజోగయ్య శంకుస్థాపన చేశారు.

ఇందు నిమిత్తం జిల్లా పరిషత్తు పది సంవత్సరాలకు రూపాయలను కలెక్టరు విరాళంగా యిచ్చారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇటీవలి ఎటు పాలు ఉలువ కేంద్రంవల్ల పశ్చిమాంధ్ర ప్రాంతంలో వున్న రైతులకు ఉపాధి కొత్తగా పాలు సంవత్సరం పొడవునా కలుగుతుందని, రైతులు ఈ కేంద్రానికి సమగ్రంగా పాలు సరఫరా చేయాలని అభ్యర్థించారు. ఈ పథకం త్రేతాయుగం, పరశురామ పాలు సామాన్యత ప్రాతిపదికపై. పశ్చాలంలో సగటు వెరి లేదు జరగగలదని, కృష్ణాజిల్లాలో పి పాల పొడి ఫ్యాక్టరీని, పశువుల కొనుగోలుకు ప్రైవేటు బ్యాంకులు యిస్తున్న ఋణాలను రైతులు వినియోగించుకొనవచ్చునని తెలియజేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ పాల చలువ కేంద్రం భీమడోలు ప్రాంతాన్నే కాక, పెదపాడు, పెద్దాపురం నియోజకవర్గాలకు కూడా ఉపయోగపడుతుందని తెలియజేస్తూ, ఈ సందర్భంగా కలెక్టర్ కృషిని బహుధా ప్రశంసించారు.

ఈ పథకం వివరాలను విస్తృత పథకాభివృద్ధి కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. పూర్ణచంద్రరావు వివరిస్తూ పాలను పెద్ద మొత్తాలలో సప్లయి చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో పాలసేకరణ 21వ తేదీనుంచి ప్రారంభం కాగలదని ఆయన తెలిపారు.

ఈ పథకం నిమిత్తం రెండు ఎకరాల స్థలాన్ని మంజూరు చేసినందుకు భీమడోలు శ్రీయుతులు కె. ఏ. ఎస్. దాస్, మోదుకూరి జాన్సన్, కిలానంద్, రామమోహనరావు నిమిత్తి అధ్యక్షులు శ్రీ వి. బంగారయ్య, జిల్లాపరిషత్తు చైర్మన్‌కు అభినందనలు తెలియజేశారు.

అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ శ్రీ వి. నారాయణరావు, భీమడోలు సర్పంచ్ శ్రీ గోపాలకృష్ణయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

వి. డి. ఓ. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

"ఒకరిపై ప్రేమ మరొకరిపట్ల ద్వేషం కారాదు"

వినీనటుల అభిమాన సంఘాలకు గుంటూరు సభలో హితవు

("ఆంధ్రజ్యోతి" పత్రికకు)

గుంటూరు, ఏప్రిల్ 13— శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘాన్ని గుంటూరులో ఏర్పాటుచేసిన సందర్భంగా జరిగిన బహిరంగసభకు శాసన సభ్యులు, మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహిస్తూ, "ఎవరు స్థాపించిన సంఘాలు సంపాదించిన కళారాధకులు జిల్లా కేంద్రాలలో అయినా కళాభవనాలను నెలకొల్పడానికి తోడ్పడాలి. యువకులు అభిమాన సంఘాలను ఏర్పాటుచేసికోవడమే కాక వారిలో కళానైపుణ్యాన్ని సంపాదించుకోవాలి. ఒకరిపై అభిమానం మరొకరిపై ద్వేషం కారాదు" అని హితవు పలికారు.

సభను శ్రీ పోసాని సాంబశివరావు ప్రారంభించారు. తొలుత శ్రీ వి. వెంకట స్వామి స్వాగతం పలికారు.

ఉత్తమమైన కళాకారుల అభిమాన సంఘాలు ఏర్పడడం ముదావహమంటూ శ్రీయుతులు కె. ఏ. ఎస్. దాస్, మోదుకూరి జాన్సన్, కిలానంద్, రామమోహనరావు, శ్రీమతి అధ్యక్షులు శ్రీ వి. బంగారయ్య, జిల్లాపరిషత్తు చైర్మన్ అభినందనలు తెలియజేశారు.

అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ శ్రీ వి. నారాయణరావు, భీమడోలు సర్పంచ్ శ్రీ గోపాలకృష్ణయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

వి. డి. ఓ. శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఆదివాసి గ్రామాలకు రవాణా సౌకర్యాలు

రాష్ట్ర సంఘం సభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంచిర్యాల, ఏప్రిల్ 13—ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాతి సేవక సంఘం మహాసభ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా బంజార గ్రామంలో వాంకిడి సంవత్సరి సమితి అధ్యక్షుల శ్రీ టి. తిరుపతి అధ్యక్షతన జరిగినది. సభను ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ వి. మాధవరెడ్డి ప్రారంభించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు కాసర్ల పద్మలు శ్రీ కె. భీమారావు స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సేవక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవర విజేత కను చదివారు.

అడవి వాకెలు, జరిమెలు, దికిరిపాకెట్టలు చేపట్టవలసిన. అక్రమ పాతకాలను ఎక్కువగా నెలకొల్పాలని, పీసు వివసించే ప్రాంతాలకు రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, బంజరు, పోరంబోకు భూములను వెంటనే పట్టాలు ఇవ్వవలెనని, పీసు పట్టాకు, ఇందుకు ఎక్కువ డబ్బును రేటా ఉండాలని, ఆదివాసి వాసి ఆదిక వంశ్యలో వివసించే గ్రామాలను ట్రైబుల్ విలేజ్‌గా వెంటనే ప్రకటించాలని, పరిశ్రమలలోపీకి ఉపాధి కల్పించాలని, పీరికి సంబంధించిన గ్రామాలకు దూరంగా ఆటవీ శాఖ పరిహస్తాలను ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాలను హస్త ద్వారాలచుద్య ఏకగ్రీవంగా ఆమోదించారు.

విద్యుద్దీపాలు

మంచిర్యాల, ఏప్రిల్ 13—ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని గ్రామంలో విద్యుద్దీపాలకు పబ్లిక్‌లెక్టరు శ్రీ కర్ణ మెమ్మ ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ మెజిస్ట్రేటు శ్రీ ఎ. నరసింహం సభకు అధ్యక్షత వహించారు.

వాంకిడి సంవత్సరి సమితి అధ్యక్షులు శ్రీ టి. తిరుపతి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల ప్రయత్నానంతరం ప్రజల మంగ వాంకిడి సమితికాని ఈ గ్రామం గ్రామానికి పుటికయిన విద్యుత్తు కి రావడం సంతోషదాయక మన్నారు.

శ్రీ వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు.

కాలు లోగుజేసి 125 రూపాయలు గ్యాంగ్ మన్‌కు బహుమతిగా దక్షిణ రైల్వే చీఫ్ ఇంజినీర్ ద్వారా ఇప్పించారు

" అప్పుడు చీఫ్ ఇంజినీర్ గుంతకల్లులోనే వున్నారు.

శ్రీ కె. ఆర్. అమోస్ విడుదలకై రిలే నిరాహార దీక్షలు

తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం ఖమ్మం శాఖ అధ్యక్షుని వివరణ

ఖమ్మం, ఏప్రిల్ 13— తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్‌ను నిర్బంధంగా తక్షణమే విడుదల చేయాలని, తదితర కోర్కెలను వెంటనే పరిష్కరించవలసిన విషయంపై ప్రభుత్వం ప్రజల దృష్టిని కేంద్రీకరించవలసి నిమిత్తం, జిల్లాలవారీ నిరాహారదీక్ష జరుపుతున్న తెలంగాణా ఉద్యోగులలో తొమ్మిదవ రోజున పాల్గొన్నవారు: శ్రీయుతులు ఎ. సుబ్రహ్మణ్యం, ఎమ్మెస్ పవన్ అలీ, ఎం. శంకర నారాయణ, కె. సీతారామారావు, ఆర్. జగన్నాథం, ఎ. పుల్లయ్యలు ప్రభృతులు తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘంలోని ఖమ్మం శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. కృష్ణ తెలియజేశారు.

ఏడవ రోజున శ్రీయుతులు వి. ఎల్పిన్, ఏ. మల్లయ్య, కె. రామారావు, ఏ. హెచ్. కేశవులు, కె. ఎస్. రంగాచారి వి. సీతారామారావు, మహమ్మద్ అబ్దుల్లా అహమ్మద్, ఎ. కోటేశ్వరరావు, ఏ. నరసింహమూర్తి ప్రభృతులు నిరాహారదీక్ష చేశారు. ఈ సంఘం. ఖమ్మం శాఖ కార్యదర్శి తెలిపారు.

పాల్వంచలో రిలే నిరాహారదీక్ష

పాల్వంచ, ఏప్రిల్ 13— తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్‌ను తక్షణమే విడుదల చేయాలని పాల్వంచ వద్ద జరిపిన రెండవ రోజుకూడా నిరాహారదీక్షలో శ్రీయుతులు కె. మోహనరావు కె. నరసయ్య పాల్గొన్నట్టు స్థానిక టి. ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథం తెలియజేశారు.

నిర్బంధితులను తక్షణమే విడుదల చేయాలి"

అఖిల తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం సభ్యుని అభ్యర్థన

కరీంనగర్, ఏప్రిల్ 13—అఖిల తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీ బి. వి. రావన్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న తెలంగాణా వారిపై పోలీసుల దారుణ దౌర్జన్యం నిరసనగా ఖండించారు.

సికిందరాబాద్, గజ్వాల్‌లలో ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న అమాయక ప్రజలపై అనవసరంగా పోలీసులు కాల్పులు జరిపారని, నిరసనాయకంగా తెలంగాణా ఆందోళనకారులను పాశవికంగా నిర్బంధించేందుకు పోలీసులను ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, వి. ఆర్. ఎ. వి. 151, వి. డి. యాక్టు క్రింద అరెస్టుచేసిన వారందరిని తక్షణమే విడుదల చేయాలని శ్రీరామన్ అభ్యర్థించారు.

నిర్బంధితులు, తాము విడుదలయ్యేంతవరకు నిరవధిక నిరాహారదీక్ష చేయాలని తెలంగాణా ప్రజలు, విద్యార్థులు తమ అభ్యర్థనకై ప్రశాంతంగా సుస్థిరమిందాలని అయన కోరారు.

నెల్లూరు జిల్లా అభివృద్ధి సంఘం

కోవూరులో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష

కోవూరు, ఏప్రిల్ 13— ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ గత సంవత్సరంలో వ్యవసాయ కార్యక్రమాలను అమలుపరచడంలో కోవూరు సమితి ప్రజలు సహకరించినందుకు నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్ హర్షాన్ని వెలిబుచ్చారు.

1968-69 సంవత్సరంలోని కార్యక్రమాలను సంఘం సమీక్షించింది.

మెమరబిలిన గ్రామాలు పెద్దులపాలెం, ఉల్లగుంటపాలెం, చౌటపూడెం గ్రామాలకు రోడ్ల నిర్మాణం నిమిత్తం 20 వేల రూపాయలు మంజూరు చేయగలమని కలెక్టరు వాగ్దానం చేశారు.

సమితిలో అక్రమంగా నిర్వహించబడుతున్న ప్రాథమిక విద్యా కార్యక్రమం ఎట్ల శ్రీ శంకరన్ ఎంతోహామ్ని వ్యక్తపరచారు.

కోవూరు పంచాయతీ సమితిని జిల్లాలో మోడల్ సమితిగా రూపొందించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. ఉందశేఖర రెడ్డి కలెక్టరుకు సూచించారు.

కావలిపట్టులు శ్రీయుతులు వి. పాపిరెడ్డి, సీమారెడ్డి వెంకటరెడ్డి, ఎస్. వేమయ్య, వ్యవసాయశాఖ డివ్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజు, కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, తదితరు జిల్లా అధికారులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని తొలి పరిశ్రమసంక్షేమాన్ని కొనగించడానికి ప్రభుత్వం తన్నుకు తీసుకోవలసిన తమిళనాడు కాంగ్రెసు అందోళనను ప్రారంభించగలదని రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యం హెచ్చరించినట్టు మద్రాసు వార్త.

రాష్ట్రంలో గురునానక్ ఫౌండేషన్ శాఖ

తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జలసింగ్‌చే ప్రారంభోత్సవం

జాతీయ సమైక్యతకు దోహదం చేయగలదని సభలో వక్తల అభిభాషణ

హైదరాబాద్, ఏప్రిల్ 13—

శిక్షుల గురువైన గురునానక్ యాభైవ శత జయంత్యుత్సవం సందర్భంగా, గురునానక్ ఫౌండేషన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖకు తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

విశ్వవిద్యాలయాలలో గురునానక్ విద్యాపీఠాల స్థాపన, విశ్వ రచనలను భారతీయ, విదేశభాషలలోకి తర్జుమా, గ్రంథాలయాల స్థాపన, మతపరమయినవైన గీతాలు, కీర్తనల రికార్డులను, ఎల్పీలను రూపొందించడం మొదలయిన కార్యక్రమాల నిర్వహణకు ఈ ఫౌండేషన్ ఉద్దేశిస్తున్నది.

ఈ సందర్భంగా సర్దార్ ఉజ్జల్‌సింగ్ ప్రసంగిస్తూ, భారతీయులంతా ఒకే జాతి అన్న దృక్పథాన్ని మొట్టమొదట మాదించిన ప్రథమ భారతీయుడు బహుశా గురునానక్ అయివుంటారని, ఆయన బోధనలు, లక్ష్యాలను, సమగ్రంగా, లాభదాయకంగా ప్రస్తుత పరిస్థితులకు అన్వయించుకొనవచ్చునని ఉద్బోధించారు.

దేశంలో కులవ్యవస్థ పల్ల సష్టాలు దోపిడి రూపంలో ప్రజలిపున్నవని మరియు, భాషల ప్రజల విభజనలే వున్నారని, ఆంధ్రప్రదేశ్ శాఖ గురునానక్ పండేళ్ళన్ని ఎదారంచేసి జాతీయ సమైక్యత, ప్రపంచ సౌభ్రాతృత్వాలకై అవిశ్రాంతకృషి జరపగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

పథకం అధ్యక్షత వహించిన పాటియాలా మహారాజా, సర్దార్ యాదవేంద్ర సింగ్ ఉపన్యసిస్తూ, ఫౌండేషన్ రాష్ట్ర శాఖకు అధ్యక్షత వహించడానికి అంగీకరించిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శాఖ అన్ని కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ పథకం సహాయాన్ని విస్తరింపజేయగలదని పాటియాలా మహారాజా తెలిపారు.

శ్రీ వి. వి. రాజు ప్రసంగిస్తూ, ప్రస్తుత అల్లకల్లోల పరిస్థితిలో గురునానక్ బోధనల ప్రచారం ఎంతైనా తగునని, సౌభ్రాతృత్వ దృక్పథం మాత్రమే పేర్పాటు, విచ్ఛిన్నకర శక్తులను ధైర్యంతో, విజయవంతంగా ఎదుర్కొనగలదని వాక్రుక్కారు.

మహిళా మండలి భవనంమీద ఆడిటోరియం

తెనాలిలో మంత్రిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఏప్రిల్ 13— స్థానిక మహిళా మండలి భవనంమీద ఆడిటోరియం నిర్మాణానికి మొన్న రాష్ట్ర మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. పథకు శ్రీమతి కొల్లా శకుంతలమ్మ కాయారమ్మ అధ్యక్షతన వహించారు.

మండలి అధ్యక్షులు డాక్టరు తలపాలి రూప్సీబాయి స్వాగతం పలుకుతూ, ఈ ఆడిటోరియం వలన, సమావేశాలు జరుపుకొనడానికి ఉపయోగపడగలదని, సుమారు మూడువందలమందికి జాగా ఉండగలదని, నిర్మాణం త్వరలో పూర్తికావడానికి సహకరించవలెనని విజ్ఞప్తి చేశారు.

డాక్టరు రూప్సీబాయి చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.

ఆడిటర్ వట్టి శ్రీ జి. పురుషోత్తమరెడ్డి, ఆడిటర్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ గంటి గోపాలం, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు పథకానికి ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీమతి బోయపాటి మర్కజాదేవి వందనసమర్పణంతో కార్యక్రమం అత్యుత్సాహంగా ముగిసినది.

నెల్లూరు జిల్లాలో పంపుసెట్ల వాడకం

ఇంజనీరు శ్రీ బి. పి. కృష్ణారావు వివరణ

కోవూరు, ఏప్రిల్ 13— నెల్లూరు జిల్లా కోవూరు సమితికి చెందిన చెర్లపాలెంలో ఇటీవల ట్రాన్స్‌ఫార్మరును నెలకొల్పుతూ జిల్లాలో 1967-68 సంవత్సరంలో 1300 పంపుసెట్లకు, 1968-69లో 2 300 పంపుసెట్లకు ఎలక్ట్రికల్ కనెక్షన్లను ఇచ్చామని హనరింపెండింగ్ ఇంజనీరు శ్రీ బి. పి. కృష్ణారావు చెప్పారు. మిగిలిన ఆరు గ్రామాలకు కూడా త్వరలో విద్యుత్ సరఫరా జరుగగలదని హామీ ఇచ్చారు.

అధ్యక్షత వహించిన కావలపట్టులు శ్రీ సీమారెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయానికి విద్యుత్తుకు సద్వినియోగం చేసుకోవలసిందిగా రైతులకు సలహా చెప్పారు.

జిల్లాలోని ఒక కోవూరు నియోజకవర్గానికే 100 ట్రాన్స్‌ఫార్మర్లు ట్రాన్స్ ఫార్మర్లు వున్నాయని వెల్లడించారు. రైతులు అవసరాలను తీర్చడానికి నార్త్ రాజపాలెంలో మరొక సెక్షన్ నెలకొల్పుతామని హనరింపెండింగ్ ఇంజనీరును కోరారు.

ఎంక్వైరీ డిపార్టుమెంటును ముఖ్యంగా సమితిలో 690 పిల్ల పాయింట్లను నెలకొల్పిన అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఎం. సిద్ధయ్య, జూనియర్ ఇంజనీరు శ్రీ ఎ. బాబూరావును శ్లాఘించారు.

రాజోలులో దోపిడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 13—గుంటూరు జిల్లా రేపల్లెకు మహారు 15 మైళ్ళ దూరనగల రాజోలులో నిన్న తేదీ తెల్లవారుజామున సుమారు 25 మంది మారణాయుధాలతో వచ్చి శ్రీ కొమ్మూరి బాపయ్య కుమారుడు శ్రీ సుబ్బారావును బరిశతోపొడిచి వారింట్లో గల నగలు, రొక్కం 15 వేల రూపాయలు దోచుకొనిపోయారు.

శ్రీ జి. బాపయ్య కుమారుడు శ్రీ వీర మోహనరావు ఇంటిమీదకు కూడా వారుపోయి ఇబ్బందులు ప్రదర్శన కొట్టగా, ఆ సమయంలో వీరమోహనరావు పారిపోగా, ఆయన చెల్లెలి వారిపైబడగా హింసపెట్టి వారింట్లోని నెండి బంగారు నగలు దోచుకొని పోయారు.

ప్రక్కవారు వారిసహాయానికి రాబోగా, వాటువాంబులు ప్రేక్షకులు రివాల్వరు చూపి భయపెట్టి దుండగులు కార్లలో పారిపోయారు.

వచ్చిన కార్లకు నెంబరు లేదు.

ఈ సంఘటన జాలూకాలోని ప్రజలను తమ భ్రాంతులను చేసినది.

క్రీడాభిరామం

మ్యూనిచ్ వద్ద ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీ

భారత జట్టు కెప్టెన్‌గా శ్రీ అబ్బాస్ హైదర్ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 13— భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య కార్యదర్శి శ్రీ అబ్బాస్ హైదర్, ఈ నెల 17 నుంచి 27 వ తేదీ వరకు పశ్చిమ జర్మనీలో మ్యూనిచ్ వద్ద జరుగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారతజట్టుకు, క్రీడలో పాల్గొనని కెప్టెన్‌గా నిన్న నియమితులైనారు.

ఈ పరిశీలి ఏకటించిన భారత జట్టులో మీర్ఖాసిం అలీ (జాతీయ ఛాంపియన్ (హైదరాబాద్), పరూక్ ఆర్. ఇరోజీ (బొంబాయి). కె. జయంత్ (మైసూరు). జి. జగన్నాథ్ (రైల్వేస్) వున్నారు.

మ్యూనిచ్ వద్ద జరిగే ప్రపంచ టేబుల్ టెన్నిస్ కాంగ్రెస్ సభలో కూడా భారత ప్రతినిధిగా శ్రీ అబ్బాస్ హైదర్ పాల్గొంటారు.

వృత్తి క్రీడాకారుడుగా ఎం.ఎల్. జయసింహ

రిక్షన్ క్రికెట్ క్లబ్బుకు దోహదం చేయనున్నట్టు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 13— 29 సంవత్సరాల నడుస్తున్నల టెస్టు క్రికెట్ క్రీడాకారుడు శ్రీ ఎం. ఎల్. జయసింహ ఈ సీజన్‌నుంచి వృత్తి క్రీడాకారుడుగా రూపొందనున్నాడు.

సెంట్రల్ లంకాషైర్ లీగ్‌లోని రిక్షన్ క్లబ్బుకు సహాయపడే నిమిత్తం ఈయన ఈ నెల 15వ తేదీన ఇంగ్లండ్‌కు వెళ్ళనున్నారు.

ఇండియాలో అధికారయుతమైన 35 టెస్టులలో శ్రీ జయసింహ ఆడాడు. దేశంలోను, విదేశాలలోను ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్‌తో జరిపిన పోటీలలో పాల్గొన్నాడు.

ఉర్దూలంగా బ్యాటింగ్ జరపడంలోను, మీడియంపేస్, ఆఫ్ స్పిన్ బౌలింగ్‌లో ఈయన ఖ్యాతిగడించాడు. 1965-66 సంవత్సరంలో బెంగాల్ జట్టుతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సాధించిన 250 పరుగులు ఈయన అత్యుత్తమ స్కోరుగా పరిగణిస్తారు. టెస్ట్ మ్యాచ్‌లలో, 1966లో ఢిల్లీవద్ద ఇంగ్లండ్‌తో జరిగిన పోటీలో 123 పరుగులు సాధించడం జరిగింది.

దేశంలో ఇకముందు మిశ్రమ ప్రయత్నాలు ఏర్పాటుకావచ్చునని, మిశ్రమ ప్రయత్నాలు కంటె కాంగ్రెసు పరిపాలన మరీ అధ్వాన్నంగా వున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ పేర్కొన్నట్టు మద్రాసు వార్త.

కుటుంబ నియంత్రణ శిబిరం

తెనాలి, ఏప్రిల్ 13—తెనాలి తాలూకాలో దుగ్గిరాలలో తూమాటి పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఫిబ్రవరి 11వ తేదీన ఆసోసియేటెడ్ మెడికల్ పబ్లిసిటీ వర్క్-సెంటర్‌లో ప్రారంభించిన కుటుంబనియంత్రణ ట్యూబెక్టమీ శిబిరం ఈ నెల మూడవ తేదీన సమాప్తమైనది.

ఈ సందర్భంగా జరిగిన పథకు సమితి ప్రెసిడెంటు శ్రీ మంచికలపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. డి. డి. ఓ. శ్రీ పి. బాపయ్య స్వాగతం పలికారు. డాక్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటరు శ్రీ హనుమంతరావు ప్రసంగిస్తూ, ఈ శిబిరాన్ని నిర్వహించిన 20 రోజులలోను 576 ట్యూబెక్టమీ ఆపరేషన్లను చేయడం జరిగినవని తెలియజేశారు.

జిల్లా మెడికల్-హెల్త్ అధికారి శ్రీ డి. మహంతి, గుంటూరు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసరు డాక్టరు డి. పద్మావతి, డిస్ట్రిక్ట్ ఫ్యామిలీప్లానింగ్ అసిస్టెంట్ సర్జన్ డాక్టరు వై. గోవిందరాజులు, సమితి మెడికల్ ఆఫీసరు డాక్టరు వి. అప్పయ్య, శ్రీ ఎ. పాండురంగారావు ప్రభృతులు ప్రసంగించారు.

130 అడుగుల లోతులో నీరు

మంగళగిరిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఏప్రిల్ 13— గుంటూరు జిల్లా మంగళగిరి జాతీయోద్యానప్రాంతంలో నీటి కొరత నివారణకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం చేసుకొన్న ప్రయత్నం వలన 130 అడుగుల లోతులో నీరు పడినది.

సుమారు 3,400 రూపాయల ఖర్చుతో రిగ్గు వేయడం జరిగినది. మరి వాలుగు వేల రూపాయలతో మోటారు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గుంటూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ టి. వి. పాండురంగం, మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ అన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, వి. డి. ఓ. శ్రీ బొక్కు సూర్యనారాయణ రిగ్గు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

మంగళగిరి సమితి ప్రాంతంలో మంచి నీటి కొరత నివారణకు పత్నుకున్న కృషి ఫలిస్తున్నది.

పేమ మాత, ఎర్రబాలెం, మంగళగిరి జి. వి. జాతీయోద్యాన ప్రాంతాలలో "రిగ్గు"తో 30 మంది 120 అడుగులవరకు బోరువేయడం జరిగినది. గంటకు 2 500 గాలనుల మంచినీరు వస్తున్నది.

రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ శర్మ

వాల్తేరులో జరిగిన వార్షిక సభలో ఎన్నిక

పాట్నా, ఏప్రిల్ 13—

భారత్ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య నూతన అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ పి శర్మ ఎన్నికైనారు వాల్తేరులో నిన్న ముగిసిన సమాఖ్య 12వ వార్షిక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

తొమ్మిది రైల్వే జోన్‌లలో పనిచేస్తున్న మూడున్నర లక్షల రైల్వే ఉద్యోగులకు ఈ సమాఖ్య ప్రాతినిధ్యం వహిస్తున్నది.

శ్రీ టర్కు టీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాకూడా పనిచేస్తున్నారు.

వాల్తేరు సభా విశేషాలు

("ఆంధ్రజ్యోతి" పత్రికకు)

వాల్తేరు, ఏప్రిల్ 13— భారతీయ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య 12వ వార్షిక సమావేశం సందర్భంగా ఏర్పాటైన వర్కింగ్ కమిటీ, ప్రతినిధుల సభలో ముందర వేసిన సంఘం నియామకానికి భారత ప్రభుత్వ వ్యతిరేక వైఖరిని పలువురు విశదీకరించి విమర్శించారు.

కొందరు ప్రతినిధులు పర్యవసానే సమ్మె బోటును ఇచ్చాలనికూడా కోరారు. అయితే కార్యనిర్వాహకవర్గం ఉద్రేక పరిస్థితిని కొంత అదుపులో కి తెచ్చి ధరల పెరుగుదల దృష్ట్యా వేతన సంబంధాన్ని విషయం మీదనవలసిన అవసరాన్ని గురించి పక్కాగా చర్చించాలని పేర్కొన్నారు.

ఇందులో పార్లమెంటు సభ్యులు, సమాఖ్య అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. ఆర్. దాసవదా బోధ్యం చేసుకుంటూ, జాతీయ కార్మిక సంఘం నివేదిక సమర్పణ జరిగే వరకు, లేదనిపై ప్రభుత్వం తర్వ గైకొనే వరకు వేచి చూడదగినదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశానికి శ్రీ దాసవదా అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి అయిన శ్రీ పి. వి. జి. రాజు పలికులకు స్వాగతం పలుకుతూ, ప్రతిరోజు దాదాపు 1 600 వ్యాగన్లను నిర్వహిస్తున్న 64 రైళ్ళ రాకపోకలు జరిగే కీలకమైన వాల్తేరు జంక్షన్‌లో ఈ పథకు జరపడం ఎంతైనా ముదావహమనిసమాఖ్యఅధ్యక్షుడు జాతి అభివృద్ధి నిమిత్తం నిర్మాణాత్మకమైన కార్మికోద్యమం సాగగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పార్లమెంటుసభ్యులు అయిన శ్రీ ఎ. పి. శర్మ నివేదికను సమర్పిస్తూ రైల్వే కార్మికుల సమస్యల పట్ల అరకొరుకు నిర్లక్ష్య వహించడం ఎంతైనా విచారకరమని, కార్మికుల "చివరి సహాయ నిరాకరమైన" సమ్మె హక్కును అత్యవసర నిర్వీర్యపరిచే నిర్బంధ చట్టం పేరుతో రద్దుచేయడం ఎంతమాత్రం తగదని అభ్యర్థించారు.

కార్మిక సంఘాల గుర్తింపు గురించి ప్రస్తావిస్తూ, రైల్వేలలో ఒకటి కంటె ఎక్కువ సంఘాలు వుండడంవల్ల క్రమశిక్షణారాహిత్యం పెచ్చరిలుతున్నదన్న ఆరోపణను ఆయన ఖండించారు. రహస్య ఓటింగుద్వారా కార్మిక సంఘాన్ని గుర్తించాలన్న సూచనను ఆయన గర్హిస్తూ ఇట్టి ఉద్యమవల్ల కార్మికోద్యమ శక్తికి భంగం వాటిల్లుతుందని హెచ్చరించారు.

దక్షిణ తూర్పు రైల్వే ఉద్యోగుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆహ్వాన సంఘం కార్యదర్శి అయిన శ్రీ పి హెచ్. శశిభూషణరావు వందన సమర్పణం గావించారు. తెలంగాణా సమస్య సందర్భంగా ముఖ్య కార్యక్రమాలవల్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి శ్రీ పి. వి. దాసన్ సదస్సుకు హాజరు కాలేకపోయినందుకు అయన విచారం వ్యక్తపరచారు.

దక్షిణ మధ్య రైల్వే అవసరాలను తీర్చలేని పరిశ్రమలు

చిన్న, చిన్న వస్తువులను కూడా ఉత్పత్తి చే